## సూర్యకుమార్ ప్రకటనపై వివాదం

టీమిండియా టీ20 క్రికెట్ జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత సౌరభ్ భరద్వాజ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌తో జరిగిన ఆసియా కప్ మ్యాచ్‌లో విజయాన్ని పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు అంకితం ఇస్తున్నట్లు సూర్యకుమార్ చేసిన ప్రకటనపై ఆయన మండిపడ్డారు.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక




సూర్యాపేట | గురువారం | 18-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:186 | పేజీలు: 4 | వెల: రూ.1/-



2

## యూరియా..? ఏదయ్యా..?

- యూరియా కోసం రైతుల పడిగాపులు
- బ్లాక్ లో కట్ట యూరియా రూ.500 పైనే

**హుజూర్‌నగర్, సెప్టెంబర్17,(నిజం చెప్తుతాం)**

రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తున్నామని మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు చెపుతున్న వాస్తవ రూపంలో అలా లేదు. ఈ ఖరీఫ్ సీజన్ లో వర్షాలు సంవృద్ధి గా కురిసి నదీ జలాల్లో పుష్కలంగా నీరు చేరడం తో సంతోషంగా పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు యూరియా కొరత రూపంలో సాగుచేస్తున్న పంటలను కాపాడుకోవడం కోసం ప్రతిరోజూ యుద్ధం చేయాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఈ పరిస్థితి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాలేదు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో రైతులు యూరియా కోసం నిరీక్షణ చేస్తున్న సంఘటనలు అనేకం. హుజూర్ నగర్ డివిజన్ పరిధిలో 1 లక్ష 40 వేల ఎకరాల్లో రైతులు వరిపంట సాగు చేస్తుండగా ఒక ఎకరానికి వచ్చేసి 3 యూరియా కట్టల చొప్పున 20వేల టన్నుల యూరియా అవసరం.

## బెల్ట్ షాపులకు చెక్..

డిజిటల్ పేమెంట్స్ అమలు చేసే షాపులకే భవిష్యత్తులో ప్రాధాన్యం

**అమరావతి,సెప్టెంబర్17,(నిజం చెప్తుతాం)**




రాష్ట్రంలో బెల్ట్ షాపుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసేందుకు సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అన్ని మద్యం దుకాణాల్లో 100 శాతం డిజిటల్ చెల్లింపుల విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నగదు లావాదేవీల వల్లే బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.



కార్మిక శాఖలో అంతా

2

# ఆ సూపరిండెంట్ దే

- కుర్చీ వదలక మొత్తం శాఖనే శాసిస్తున్న సూపరిండెంట్
- డిప్యుటేషన్ ను శాశ్వతంగా మార్చుకున్న సూపరిండెంట్ ఎం.డి రెహమాన్...
- పన్నెండు సంవత్సరాలకు పైగా ఒకే పదవీలో.. పేరుకే సూపరిండెంట్ కానీ బోర్డు మొత్తం తన గుప్పిట్లోనే..
- లేబర్ బోర్డు నుంచి కదిలేందుకు ససేమిరా..
- ఉన్నత అధికారుల అండదండలతో బోర్డు లో తిష్ట..
- ఫిర్యాధుల ఇన్వార్డ్ రిజిస్టర్ కూడా ఆయన గుప్పిట్లోనే

**అయితే ఏం చేయాలని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న అధికారి**

**సోమాజిగూడ, సెప్టెంబర్ 17 (నిజం చెప్తుతాం):**

కార్మిక శాఖ పరిధిలోని భవన మరియు ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డ్ లో సూపరిండెంట్ ఉద్యోగి ఎం.డి రెహమాన్ డిప్యుటేషన్ పై వచ్చి ఏకంగా పన్నెండ్ సంవత్సరాలుగా ఒకే స్థానంలో ఎలాంటి బదిలీ లేకుండా కొనసాగుతున్నాడు. ఒకే కుర్చీ మీద పన్నెండ్ సంవత్సరాలుగా స్థిరంగా కూర్చున్నాడు. ఆశ్చర్యపోయే విషయమేంటంటే డిప్యుటేషన్‌పై వచ్చి ఇన్ని సంవత్సరాలు బదిలీ లేకపోవడం సుదీర్ఘ డిప్యుటేషన్ నిబంధనలకు విరుద్ధం. ఇది సాధారణ డిప్యుటేషన్ వ్యవధి కంటే చాలా ఎక్కువ. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాల ప్రకారం పారదర్శకత, సమానత్వం, బాధ్యతాయుతమైన పాలన ప్రతి అధికారి తప్పనిసరి విధి. ఈ సూత్రాలను ఉల్లంఘిస్తూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పనిచేస్తున్న సూపరిండెంట్ రెహమాన్ గత పన్నెండు సంవత్సరాలకు పైగా ఒకే స్థానం లో కొనసాగుతున్నారు. అలాగే టిఎస్ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ మరియు ట్రాన్స్ఫర్ గైడెన్స్ ప్రకారం ఒక ఉద్యోగి నాలుగు సంవత్సరాలకు మించి ఒకే స్థానం లో కొనసాగరాదు. దీని ఉల్లంఘన వల్ల అవినీతికి అవకాశం ఖచ్చితంగా ఏర్పడుతుంది.ఒక ప్రభుత్వ ఉద్యోగి తన పదవిని వాడుకుని, చట్టానికి విరుద్ధంగా, తనకు లేదా మరొకరికి ఆర్థిక ప్రయోజనం కలిగించే విధంగా వ్యవహరిస్తే, ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ అక్ట్, పంతొమ్మిదివందల ఎనబైనిమిది సెక్షన్ పదమూడు(ఒకటి)(డి) కింద శిక్షార్హుడు అవుతాడు. అది స్పష్టమైన అవినీతి నేరం కిందకి వస్తుంది.పదోన్నతి వస్తే ఎగిరి గంతేసే అధికారులను చూసుంటాం. కానీ తెలంగాణ కార్మిక శాఖ విభాగంలో విధులు నిర్వహించే అధికారి ఇందుకు విరుద్ధంగా ఉన్నాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పద్నాలుగు ఏండ్లుగా ఒకే పదవిలో కొనసాగుతున్నాడు. ప్రభుత్వం ఏదైనా కానీ పైరవీలు పలుకుబడితో ఏండ్లుగా డిప్యుటేషన్ లో కొనసాగుతున్నాడు. అందుకు కారణం ఏంటంటే బోర్డులో ఉన్న కార్మికుల సంక్షేమం కోసం ఉన్న సెస్ డబ్బులే ఇందుకు కారణం అనుకోవచ్చు. ఇప్పటి వరకు ఈయన చేసిన అవినీతి అక్రమాలు అన్ని ఇన్ని కాదయమొహమ్మద్ రెహమాన్ సీనియర్ అధికారుల రక్షణను కలిగి ఉన్నట్లు కనిపిస్తోంది,ఇది ఎటువంటి జవాబుదారీతనం లేకుండా తన కార్యకలాపాలను సాదించుకున్నాడు.



రాత్రికి రాత్రి యూరియా తరలిస్తున్న

## ఫర్టిలైజర్ షాపు యజమాని

- వ్యవసాయ అధికారులు లేకుండా .యూరియ అమ్ముతున్న ఫర్టిలైజర్ డీలర్

**నేరేడుచర్ల,16/నిజం చెప్తుతాం న్యూస్ .**

నేరేడుచర్ల ఫర్టిలైజర్ షాపులో రాత్రికి రాత్రి యూరియా తరలిస్తున్న షాపులు యజమానులు వ్యవసాయ అధికారికి తెలవకుండా ఫర్టిలైజర్ షాపుల వారికి నైట్ యూరియ ఎలా వస్తుంది.రామాపురం రోడ్డులోని ఒక ఫర్టిలైజర్ షాపులో యూరియా దిగుమతి.వ్యవసాయ అధికారి లేకుండా యూరియా అమ్మకం.. నేరేడుచర్ల లో ఫర్టిలైజర్ షాపులు యాజమాన్యం రాత్రికి రాత్రే యూరియా దిగుమతి చేసి రాత్రికి,రాత్రే తరలిస్తున్న ఫర్టిలైజర్ షాప్ యజమాని.ఫర్టిలైజర్ షాపుయజమానులు పెస్టిసైడ్ ఖాతాల వారికి మాత్రమే యూరియ నైట్ అందిస్తున్నారు.స్పందించి ఫర్టిలైజర్ షాపు యజమాని మీద తగు చర్య తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.



హైదరాబాద్ మెట్రోలో ట్రాన్స్‌జెండర్లకు

## కొలువులు

- 20 మంది ట్రాన్స్‌జెండర్లు సెక్యూరిటీ గార్డులుగా నియామకం
- నియామక పత్రాలు అందజేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- ట్రాఫిక్ విభాగం తర్వాత మెట్రో భద్రతలోనూ అవకాశం

**హైదరాబాద్,సెప్టెంబర్17,(నిజం చెప్తుతాం)**

ట్రాన్స్‌జెండర్ల సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌లో 20 మంది ట్రాన్స్‌జెండర్లకు సెక్యూరిటీ గార్డులుగా ఉద్యోగాలు కల్పించింది. ఈ మేరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వారికి నియామక పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ నిర్ణయంతో మెట్రో రైళ్ల భద్రతా విధుల్లో వారు భాగస్వాములు కానున్నారు.

తెలంగాణ సాయుధ పోరాటం

# చాలా గొప్పది

## మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం
- రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం




**హైదరాబాద్,సెప్టెంబర్17,(నిజం చెప్తుతాం)**

ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ తెలంగాణ ఉద్యమ చరిత్ర, మహిళల పాత్ర, అభివృద్ధి లక్ష్యాలపై మాట్లాడారు.తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదని గుర్తుచేస్తూ, "మహిళల అభివృద్ధికి మేం అండగా నిలుస్తాం. కోటి మందిని కోటీశ్వరులుగా చేయడం మా లక్ష్యం" అని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణను స్వేచ్ఛ, సమానత్వంలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు.విద్య మాత్రమే భవిష్యత్తుకు దారి చూపే మార్గమని, అందుకే ప్రపంచ స్థాయి విద్యా అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోందన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని

# ఎదుర్కొందాం

- జాతీయ సమైక్యతా దినోత్సవం రోజున కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ప్రభుత్వానివి నియంతృత్వ పోకడలని తీవ్ర విమర్శ
- గ్రూప్-1, రైతుల సమస్యలపై ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ



**హైదరాబాద్,సెప్టెంబర్17, (నిజం చెప్తుతాం)**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణులతో వ్యవహరిస్తోందని, ఈ పోకడలను తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదుర్కోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

## కొత్త పార్టీని ప్రకటించిన తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్,సెప్టెంబర్17,(నిజం చెప్తుతాం)**

తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. తన పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అనే పేరును ఖరారు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించి ప్రజల ముందుకు తెచ్చారు.



## ఆయుధాలు వదిలేస్తాం..

- మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో ప్రకటన
- ఆగస్టు 15వ తేదీతో ఉన్న ఈ ప్రకటన నిన్న రాత్రి వెలుగులోకి
- నెల రోజుల పాటు కాల్పుల విరమణ ప్రకటించి, గాలింపు చర్యలను నిలిపివేయాలని వినతి

**సెప్టెంబర్17,(నిజం చెప్తుతాం)**

భారతదేశంలో పలు రాష్ట్రాల్లో సాయుధ పోరాటం చేస్తున్న మావోయిస్టు పార్టీ తాత్కాలికంగా ఆయుధాలను విడిచిపెట్టి ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో ఒక ప్రకటన విడుదలైంది.ఆగస్టు 15వ తేదీతో కూడిన ఈ ప్రకటన మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. ఇందులో మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధమని, ప్రజా సమస్యల పరిష్కారానికి గళం విప్పుతామని స్పష్టం చేశారు.పార్టీ ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ మే 21న ఛత్తీస్‌గఢ్‌లోని గుండెకోట్ సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన విషయం తెలిసిందే.

# కార్మిక శాఖలో అంతా ఆ సూపరిండెంట్ దే

మొదటిపేజీ తరువాయి..

అతని దీర్ఘకాల డిప్యుటేషన్ మరియు రక్షణ వెనుక ఎవరున్నారో అధికార యంత్రాంగం దర్యాప్తు చేయాలని మేము అభ్యర్థిస్తున్నాము. ఇది ప్రక్రియ యొక్క పారదర్శకత మరియు జవాబుదారీతనం గురించి తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తుతుంది. అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, ఈ శాఖ పనితీరులో న్యాయంగా మరియు పారదర్శకతను పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో డిమాండ్ చేస్తున్నారు.'చెమ్చా'..ఏ పాత్రలో ఉంచితే ఆ పాత్రలో ఉన్న ఆహారపదార్థాలను ఖాళీ చేస్తుందంటారు.! సరిగ్గా అలానే.. సూపరిండెంట్ రెహమాన్ కార్మిక శాఖలో తిష్టవేసి పాత్రలోని ఆహారాన్నే కాదు..ఆ పాత్రనే ఖతంబట్టిచ్చేట్టు తయారైందక్కడ.! ఇదెక్కడో కాదు.. సాక్షాత్తు.. రాష్ట్ర రాజధానిలోని టంగుటూరి అంజయ్య కార్మిక కార్యలయంలో (రాష్ట్ర కార్యాలయంలో)%?

**%కమీషన్ల కోసమే డిపాజిట్లు...**

జి.ఓ.యం నం: పద్దెనిమిది ప్రకారం వివిధ శాఖలలో ఉన్న నిధులను 'ఫిక్స్.డ్ డిపాజిట్'ల రూపం లో మూడు బ్యాంక్ లలో మించి పెట్టకూడదని సూచించింది. కానీ అలా కాకుండా ఈ సూపరిండెంట్ నిబంధనలకు విరుద్ధంగా సంక్షేమ బోర్డ్ నిధులను పదికి పైగా ప్రైవేట్ బ్యాంక్ లలో కమీషన్స్ కోసం ఎఫ్డి చేయించాడని వినిపిస్తోంది. ఎక్కువ కమీషన్స్ ఎవరు ఇస్తే వారి బ్యాంక్ లలో ఎఫ్డి చేయించాడని తెలిసింది. అమీర్ పెట్ మెట్రో స్టేషన్ సాక్షిగా ఫిక్సుడ్ డిపాసిట్ ల కమీషన్ లావాదేవీలు జరుగుతాయి.ఆయా బ్యాంక్ ల మేనేజర్ లను సంప్రదించి ఆరా తీయగా వెలుగులోకి వచ్చిన వాస్తవాలెన్నో.!

**వందల కోట్ల నిధులు పక్కదారి...**



కార్మిక శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ట్రైనింగ్ లకు న్యాక్ (ఎన్ ఏ సి) అనే ప్రభుత్వరంగ సంస్థ ఉన్నప్పటికీ అట్టి సంస్థకు ముఖ్యమంత్రి చైర్మన్ గా వ్యవహరిస్తారు. అయినప్పటికి ప్రభుత్వరంగ సంస్థకు విలువ ఇవ్వకుండా ప్రైవేట్ ఏజెన్సీలను తీసుకువచ్చి ప్రైవేట్ ఏజెన్సీలకు ఎక్కువ విలువ ఇస్తున్నాడని సమాచారం.అసలు ట్రైనింగ్ అనేది ఇవ్వకుండా ఇచ్చినట్లు చూపిస్తూ వందల కోట్లరూపాయలు అక్రమంగా పక్కదారి పట్టించాడని విశ్వసనీయ సమాచారం.

**రాస్తే రామాయణం..చెప్తే భారతం..**

ఎలాంటి స్థాన చలనం (ట్రాన్స్ ఫర్) లేకుండా పద్నాలుగు సంవత్సరాలుగా ఒకే స్థానం లో ఉన్నటువంటి సూపరింటెండ్ అవినీతి అక్రమాలు పైన పేర్కొన్నవే కాకుండా రాస్తే రామాయణం, చెప్తే భారతం. అతని అవినీతికి హద్దు అదుపు లేకుండా ఉందని ఆఫీసులో చిలువలు పలువలుగా చెప్పుకుంటారుఅనేక అక్రమాలు, అవినీతి కి పాల్పడుతున్న సూపరింటెండ్ పై విచారణ చేపట్టి చట్ట రిత్యా చర్యలు తీసుకొని తనను వేరె శాఖకు బదిలీ చేసి సంక్షేమ బోర్డు ను కాపాడాలని కార్మికులు, కార్మిక సంఘాలు కోరుతున్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం



చౌటుప్పల్,సెప్టెంబర్17 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల పరిధి అంకిరెడ్డిగూడెం గ్రామంలో 30వ బూతులో సెప్టెంబర్17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ బూతు అధ్యక్షులు బత్తుల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుడు ముధం మల్లయ్య గౌడ్ చేతుల మీదుగా జాతీయ జెండా విష్కరణ చేయించారు.అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ75 వ జన్మదిన సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్,మండల ఉపాధ్యక్షులు పర్నే శ్రీనివాస్ రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు కాకులారం మల్లారెడ్డి,పాలెం వెంకటేశం,వలందాసు వెంకటేశం,ముద్దం మహేష్,సుర్వి లచ్చయ్య,మోడేపు పిచ్చయ్య,శ్యామల యాదయ్య,గంగిరెడ్డి రమణారెడ్డి,బావండ్లపల్లి మల్లేష్,మునుకుంట్ల శంకరయ్య,మొడం వెంకటేష్,బెలిద రఘు తదితరులు పాల్గొన్నారు

**చౌటుప్పల్,సెప్టెంబర్17(నిజం చెపుతాం):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో 17 సెప్టెంబర్ 1948 నాటి చారిత్రక ఘట్టానికి గుర్తుగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో "తెలంగాణ ప్రజా పాలన"దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,వీరమల్ల సత్తయ్య, మోగుదాల రమేష్ గౌడ్,మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి,సూపర్వైజర్లు రాజీవ్ కుమార్,రాము,సిబ్బంది మలిగే శంకర్,వెంకటేష్,కృష్ణ,కిషోర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..




**చౌటుప్పల్,సెప్టెంబర్17 (నిజం చెపుతాం):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని,మండల ప్రజా పరిషత్తు ప్రత్యేక అధికారి పి.రవీందర్ బుధవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**చౌటుప్పల్,సెప్టెంబర్17(నిజం చెపుతాం):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సెప్టెంబర్ 17న ప్రజా పాలనలో భాగంగా స్టేషన్ ఆవరణలో జాతీయ పతాకాన్ని సీఐ విజయ్ మోహన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదిరెడ్డి,ఆర్ఎస్ఐ ఆంజనేయులు,ఏఎస్ఐ జంగయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# యూరియా..? ఏదయ్యా..?

మొదటిపేజీ తరువాయి..





మొదటి సీజన్ కు 6 నుండి 7 టన్నుల యూరియా ఇప్పటి వరకు సహకార సంఘాలు రైతుమిత్ర, ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా సరఫరా అయిందని వ్యవసాయ అధికారులు లెక్కలు చెబుతున్నారు. కానీ అధికారులు చెప్పే లెక్కలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేదు. ఇదే అదునుగా ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు ఒక్కో యూరియా కట్ట రూ.500 పైనే అమ్ముతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సహకార సంఘాల ద్వారా ఎన్ని ఎకరాలు ఉన్న ఒక్కో రైతుకు 2 కట్టల చొప్పున అదికూడా సంఘాల్లో సభ్యత్వం ఉన్న రైతులకే యూరియా ఇస్తున్నారు. హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక సహకార సంఘాల వద్ద యూరియా కోసం రైతుల పడిగాపులు చూస్తే అయ్యో పాపం అనిపిస్తుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు క్యూ లైన్లో ఉన్న రైతులకు సరిపడా యూరియా వస్తుందా అంటే అదీ లేదు. ఉదయం నుండి సాయంత్రం వరకు లైన్లో ఉంటే ఒక కట్ట కూడా అందని పరిస్తితి. గతంలో ఈ పరిస్థితి లేదని కేంద్రంలో రాష్ట్రం లో అధికారంలో ఉన్న అధికార పార్టీ నాయకులు యూరియా కొరతపై ఒకరిపై ఒకరు విమర్శలు మాని రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.

# నిరుద్యోగులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటా

**- నిరుద్యోగులు అధైర్య పడకండి. నిరసనలు ధర్నాలు మానుకోండి**

**- మీ సమస్యలు వినడానికి అవసరమైతే అశోక్ నగర్ చౌరస్తా, దిల్ సుఖ్ నగర్,సెంట్రల్ లైబ్రరీకి నేనే వస్తా**

**- గన్ పార్కు వద్ద నిరుద్యోగులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



చౌటుప్పల్,సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం): సెప్టెంబర్ 17 సందర్భంగా నిరుద్యోగుల ఆహ్వానం మేరకు హైదరాబాదులోని గన్ పార్క్ వద్ద నిరుద్యోగులతో కలిసి అమరవీరుల స్థూపానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరుద్యోగులు పోషించిన పాత్ర వెలకట్టలేనిదన్నారు. పదేళ్లలో నిరుద్యోగుల కలలు కల్లలుగానే మిగిలిపోయాయని, ఒక గ్రూప్ వన్ కూడా వేయలేకపోయారన్నారు. టిఆర్ఎస్ పాలన కుటుంబ పాలనగా కొనసాగి అవినీతిమయంగా మారి దోచుకుని అప్పులపాలు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని, తెలంగాణ యువత కేసీఆర్ ను ఫామ్ హౌస్ కు పంపించడానికి పోషించిన పాత్ర అమోఘమైనదన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, నిరుద్యోగులకు అండగా ఉంటానని,అధైర్య పడొద్దని తెలిపారు. చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం.ఇది ప్రజల ప్రభుత్వం.సెప్టెంబర్ 17ను కూడా ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు.సోనియాగాంధీ కలలు కన్న తెలంగాణ రాష్ట్రం పదేండ్ల కాలంలో సహకారం కాలేదు.రాబోయే రోజుల్లో మీ అందరికీ ఉద్యోగాలు వస్తాయి.

ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం అనేది సాధ్యమయ్యే పని కాదు. అయినా ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు చదువుకున్న యువత తమ కాళ్ళ మీద నిలబడేలా ఉపాధి మార్గాలు చూపిస్తామన్నారు.

మీకు న్యాయం జరిగే వరకూ మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.ప్రభుత్వానికి నిరుద్యోగులకు మధ్య వారధిగా పని చేస్తానని పేర్కొన్నారు.నిరుద్యోగులకు ధైర్యం చెప్పడానికి ఇక్కడికి వచ్చానని,నిరుద్యోగులు అధైర్య పడవద్దన్నారు.

మీ సమస్యలు వినడానికి అవసరమైతే సెంట్రల్ లైబ్రరీ కి,అశోక్ నగర్ చౌరస్తా కి,దిల్ సుఖ్ నగర్ కి వస్తానని తెలిపారు. నిరసనలు,ధర్నాలు అవసరం లేదు.ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మీ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్, నారాయణపురం,మునుగోడు,చండూరు తదితర మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

డిండి సెప్టెంబర్ 17 నిజంచెపుతాం: డిండి మండల కేంద్రములో ప్రభుత్వ కార్యాలయముల యందు సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజలపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి వెంకన్న, నీటిపారుదల శాఖ కార్యాలయంలో డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసులు, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో ప్రిన్సిపల్ రాధాకృష్ణ, జాతీయ పథకమును ఎగరవేశారు.







ఈ సందర్భంగ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకన్న మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని మహిళకు ఉచిత బస్సు,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు,సన్నబియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు,2లక్షల రుణమాపి, భూ భారతీ,500 వందలకే గ్యాస్,రైతు భరోసా,మహిళ సంఘాలకు స్వయం ఉపాధి తదితర పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివానందం,జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, శివాజీ, అజయ్, వెంకటయ్య,రామస్వామి, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం గ్రామశాఖ కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవం



ఆలేరు, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని బహుదూర్ పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం బుధవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్,కో కన్వీనర్ జివికపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని నడిపించారు.గ్రామశాఖ నూతన కమిటీలో అధ్యక్షునిగా కొరుటూరు ఉపేందర్,ఉపాధ్యక్షునిగా కొరుటూరు ఉదయ్ కిరణ్,ప్రధాన కార్యదర్శిగా కొరుటూరు ఉదయ్ కుమార్,కోశాధికారిగా కొరుటూరు శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరులు రాజకీయ,ఆర్థిక,సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది.కుమ్మర్ల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక సహాయ సహకారాలు అందించాలి అన్నారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొరుటూరు బాలరాజ్,కొరుటూరు శ్రీనివాస్,సాయి గూడెం అధ్యక్షుడు గంగాధరి పరమేష్,గంగాధరి కిరణ్ కుమార్,గంగాధరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగ గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 17(నిజంచెపుతాం) యువజన కాంగ్రెస్ నాయకుడు. డొంకెన గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం అట్టహాసంగ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పులుగం రవికుమార్, సుంకె ప్రసాద్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డొంకెన పాండు( స్కైలాబ్ గౌడ్ ), కొంగరి నరహరి, గుజ్జుక రవికుమార్, దుబ్బాసి కుమారస్వామి,బింగి శివానంద్, గుజ్జుక శ్రీనివాస్( కోటయ్య), డొంకెన మహేందర్ గౌడ్, బాబు, మీస వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ముందంజలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**- వికలాంగులకు సిమెంట్ బస్తాలు అందజేత.**

ఆలేరు, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని 9వ వార్డులోని ఇందిరమ్మ ఇళ్ల కట్టుకుంటున్న వికలాంగులకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారం తో సిమెంట్ బస్తాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ కిష్టమ్మ బాలయ్య కు 50 సిమెంట్ బస్తాలు,జూకాంటి కిష్టయ్య లకు 25 బస్తాల సిమెంట్ వికలాంగులకు అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎంఎ.ఏయాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎగ్గిడి శ్రీశైలం,మోర్తల మోహన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,జటసిద్దులు,రాపోలు విక్రమ్,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కాసుల భాస్కర్,విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శ

**- మాజీ కౌన్సిలర్ చింతలఫణి శ్రీనివాసరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష.**

ఆలేరు, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం నాడు ఆలేరు పట్టణానికి విచ్చేసి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఆలేరు 1వ వార్డు సీనియర్ నాయకుడు చింతలఫణి శ్రీనివాసరెడ్డినీ పరామర్శించారు.ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ.ఎజాజ్,మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్ గౌడ్,పిఏసిఎస్ డైరెక్టర్ కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి,దోనకొండ కృష్ణ,బాల్తే రాములు,చకిలం శ్రీను,కాసుల భాస్కర్,జట్ట సిద్ధులు,సాయి,యాదగిరి,మొరిగాడి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 17(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను బుధవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ..లోకనాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి యొక్క ఆశీస్సులతో వందేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మా యొక్క ఆయుష్షుని కూడా ఆయన కి ఇచ్చి ఈ దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలవాలని రోజుకు 18 గంటలు శ్రమిస్తూ దేశం కోసం పరితపిచ్చేటువంటి ఆ నాయకుడు ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం పట్టణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చయ్య ,లక్ష్మీనారాయణ,మల్లారెడ్డి, గుంటిపల్లి సత్యనారాయణ, నాయకులు చంద్రమౌళి,నరేష్, భానుచందర్, సత్యనారాయణ, ప్రభాకర్, బుచ్చిబాబు, రాఘవుల నరేందర్,సత్యం, మహిళా నాయకులు రాజమణి,రేఖ,హేమ,వాసుదేవ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా..ప్రజాపాలన





రామగుండం సెప్టెంబర్ 17, (నిజం న్యూస్)అర్హులందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాల అమలు. పెద్దపల్లి జిల్లాలో.. నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి.ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ తయారీకి కృషి.ఎస్సీ వర్గీకరణ,బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి.పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లతో పలు అభివృద్ధి పనులు.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో పాల్గోన్న,రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్.పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. బుధవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి,జాతీయ పతాకావిష్కరణ చేసారు.అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కోకటిగా అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల,500 రూపాయల గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న,2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని, అన్నారు.13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ.. సిసి రోడ్లు,సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు,స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్,పురపాలక భవనం,డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రాజీవ్ ఆరొగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి,10 లక్షలకు పెంచామని,23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్,26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో,మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ,బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ.అన్నయ్య గౌడ్,అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ,డి.వేణు, డి.సి.పి.కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య,కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీనివాస్,జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావంతో.. అట్టహాసంగా యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం నిర్వహణ

రామగుండం సెప్టెంబర్ 17,(నిజం న్యూస్) యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో..నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లు డి.వేణు,జె.అరుణశ్రీ లతో కలిసి పాల్గొన్నారు0ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ , జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని,విరాట్ విశ్వకర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతో, భక్తిశ్రద్ధలతో,అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారుదేశంలో..పూర్వకాలంలో అద్భుతమైన నైపుణ్యంతో విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులు ఉన్నారని మన భవిష్యత్తు తరాలు తెలుసుకోవాలని, అందుకు ఇలాంటి ఉత్సవాలు దోహద పడతాయని అన్నారు.విశ్వకర్మ సంఘ నేతలు మాట్లాడుతూ, అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.విశ్వకర్మ జయంతి సందర్భంగా అధికారిక సెలవు ప్రకటించాలని సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో..జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.





# ఎందరో మహనీయుల త్యాగఫలమే ఈ తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం





**- రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 17: భూపాలపల్లి జిల్లా కి ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ..ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు గుర్తుంటాయని, నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని, తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులని, వారి ఆలోచనలే ప్రభుత్వ ఆచరణ, వారి ఆకాంక్షలే... ప్రభుత్వ కార్యాచరణ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉ ందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 సంవత్సరాల క్రితం తెలంగాణ గడ్డపై రాచరికానికి, నియంతృత్వానికి, పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా సాయుధ వీరులు నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను ముట్టడించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం సెప్టెంబర్ 17, 1948న మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైందన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు అది పేర్కొన్నారు. తెలంగాణ అంటే త్యాగం. ఆ త్యాగాలకు ఆద్యుడు దొడ్డి కొమురయ్య, వరంగల్ కు చెందిన షేక్ బందగి భాను నాయక్ లకు నివాళులర్పించారు. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న మన జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డికి, పార్లమెంటు, శాసనమండలి, శాసనసభ్యులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ వేడుకల్లో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పి నరేష్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై గీతాలు ఆలపించారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన స్వచ్ఛత హీ సేవ 2025 వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేపించారు.

# జిల్లా కేంద్రంలోని గర్ల్స్ ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల సమస్యలు వెంటనే పరిష్కరించాలీ

**- ప్రస్తుతం ఉన్న హాస్టల్ వార్డెన్ సమ్మయ్య నీ వెంటనే సస్పెండ్ చేయాలి.**
**- లేడి వార్డెన్ ను వెంటనే నియమించాలి..**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్.**




జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 17: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని గర్ల్స్ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సమస్యలు తెలుసుకుందామని వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని అడ్డుకున్న హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని హాస్టల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ విద్యార్థినిలు గత నాలుగు రోజుల నుంచి అనేకమైన సమస్యలు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితి హాస్టల్లో ఉంది అందులో పని చేసే వర్కర్స్ వారి యొక్క డిమాండ్లను పరిష్కరించాలని వారు సమ్మెలోకి దిగడం జరిగింది. దీనిద్వారా హాస్టల్లో చదువుకునే విద్యార్థినిలకు అనేకమైన సమస్యలు భోజనం వండుకోవడం లాంటి సమస్యలు ఎదురవుతున్నాయి. తక్షణమే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని దాంతోపాటు వర్కర్స్ యొక్క న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వారికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ విద్యార్థినిల సమస్యలు కూడా పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. గర్ల్స్ హాస్టల్ అయినప్పటికీ ఆ హాస్టల్ కి లేడి వార్డెన్ లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్యను ఎన్నిసార్లు అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే పరిస్థితి లేదు తక్షణమే ప్రస్తుతం ఉన్న వార్డెన్ సమ్మయ్య సార్ నీ సస్పెండ్ చేసి లేడీ వార్డెన్ ను వెంటనే నియమించాలిఅని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

జడ్చర్ల సెప్టెంబర్ 17, (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగారాష్ట్ర ప్రజా పాలన దేశానికి ఆదర్శం ఎమ్మెల్యే పేదలకు చేరువలో సంక్షేమ పథకాలు, పారదర్శక పరిపాలన ముఖ్య ఉద్దేశ్యంరాష్ట్ర ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలతో కలిసి హాజరైన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , సహచర ప్రజాప్రతినిధులు, ప్రజా ప్రతినిధి వర్గాలతో కలిసి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. నేటి రోజున మన రాష్ట్రం ప్రజా పాలనలో, పరిపాలనా పారదర్శకతలో దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి చేపడుతున్న పాలనలో ప్రతీ పేదవాడి అంచెల అంచెలకు సంక్షేమ పథకాల ఫలాలు చేరుతున్నాయి. ఈ ప్రజా పాలన దినోత్సవం మనం ప్రజలందరికీ దగ్గరగా ఉండే పాలనను గుర్తు చేసే ప్రత్యేక వేడుక" అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వైద్య సిబ్బందికి,హెపటైటిస్ బి వ్యాధి నిరోధక టీకాలు..

రామగుండం సెప్టెంబర్ 17, (నిజం న్యూస్) జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి యందు వైద్య సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమమును జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి,పెద్దపల్లి,డాక్టర్ వాణిశ్రీ మరియు టి.వి.వి పి.ఆసుపత్రుల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ,హెపటైటిస్ బి వ్యాధి ముఖ్యంగా..రక్తం,శరీర ద్రవాల వ్యాప్తి చెందుతుంది,కావున హెపటైటిస్ బి సోకిన వ్యాధికి సేవలు అందించే క్రమంలో..ఈ వ్యాధి వైద్య సిబ్బందికి సోకే అవకాశం ఉంది అని అన్నారు. అందుకు వైద్య సిబ్బంది రక్షణ కొరకు ఈ వ్యాధి నిరోదక కార్యక్రమం చెప్పట్టడం జరిగింది అని అన్నారు.జీరో డోస్ తీసుకున్నాక నెలకు ఒక డోస్,6 నెలల తర్వాత రెండవ డోస్ తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో..ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. కిరణ్,ఆర్.ఎం.ఓ.డాక్టర్ విజయ్,నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి జమున మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు

యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 17(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వ సృష్టికర్త విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి పాదాల వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ నాయకులు వడ్లోజు వెంకటేష్, వీరస్వామి, రత్నయ్య చారి, నరసింహ చారి, భగవంత్ చారి, రాళ్ళబండి లక్ష్మయ్య, మహేష్,నరసింహ చారి, గోపాల్ చారి,రాములు, నరసింహ చారి,



దశరథ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధి





## - శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు.వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర రావు ఉపస్థితులయ్యారు.

# స్వాస్థ్ నారి సశక్త్ పరివార్ వైద్య ఆరోగ్య శిబిరం ప్రారంభం





## - స్వాస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్'ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
## - వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)బుధవారం ఘనపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాస్థ్ నారి సశక్త్ పరివార్ వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ అభియాన్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు అందించనున్న వైద్య సేవలను వార్డు వారిగా తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మహిళల ప్రాధాన్యత ఎంతో ఉంటుందనీ అంతటి ప్రాధాన్యత కలిగిన మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుపడుతుందన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం స్వాస్థ్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమం ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు పుట్టిన బిడ్డ నుండి అన్ని వయసుల మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు(మెడికల్ టెస్టు) జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో నిర్వహించి వైద్యం అందించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈరోజు 11.40 గంటలకు దేశ ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కో రోజు ఒక్కో స్పెషలిస్ట్ వైద్యుడు వచ్చి మహిళలకు వైద్య పరీక్షలు చేసి చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం విద్యా, వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అన్ని వైద్య కేంద్రాలు, విద్యాలయాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో సైతం జిల్లా కలెక్టర్,తనకు వచ్చే నిధులను విద్యా, వైద్య రంగాలకు వెచ్చించి అవసరమైన వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ప్రత్యేక శ్రద్ధ పెట్టి యూనియన్ బ్యాంక్ సహకారంతో రూ. 2.5 కోట్ల వ్యయంతో ఒక సిటీ స్కాన్ సెంటర్ ను మంజూరు చేసినట్లు తెలిపారు.అదే విధంగా మండలంలోని సోలీపూర్ గ్రామం అతి పెద్దదని, గ్రామానికి దగ్గరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేనందున 6 పడకల వైద్య ఆసుపత్రిని సోలీపూర్ లో ఏర్పాటు చేసేందుకు అనుమతి తీసుకోవడం జరిగిందన్నారుఅంతే కాకుండా ఇక్కడ వచ్చిన మహిళలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా హెల్త్ ప్రొఫైల్ ఇస్తారని చెప్పారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబరు 2 వరకు రోజువారీగా ఏ రోజున ఏ స్పెషలిస్ట్ వైద్యుడు రానున్నారో ముందుగానే ప్రజలకు తెలిసే విధంగా షెడ్యూల్ ను ప్రకటించి పత్రికల్లో సైతం వచ్చే విధంగా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డా. చైతన్య, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగా రావు, సింగిల్ విండో డైరెక్టర్ సాయిచరణ్ రెడ్డి,ఇతర వైద్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలి..





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)బుధవారం ఘనపూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం అనే ప్రత్యేక కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి ప్రారంభించారు.పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో మహిళలు, పిల్లలకు స్థానికంగా లభించే ఆహార పదార్థాల్లో పౌష్టికాహారం ఎందులో ఉంటాయి, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల జరిగే లాభాలు ఏంటి, పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల గర్భిణీలు, పిల్లలు, మహిళల పై ఎలాంటి దుష్ప్రభావాలు పడతాయి అనే విషయాలను అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, చిన్న పిల్లలకు పౌష్టికాహార ఆవశ్యకత పై వివరించి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఈ నెల రోజులు పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమాలు ఒక షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పిల్లలు, మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, సిబ్బంది పై ఉంటుందన్నారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని తినిపించారు.ప్రభుత్వం ద్వారా అంగన్వాడి కార్యకర్తలు, ఆయా లకు ఒక్కొక్కరికి రెండేసి చొప్పున ఉచితంగా అందిస్తున్న చీరలను కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. త్వరలోనే మహిళా సంఘాల సభ్యులందరికీ బతుకమ్మ పండగ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, సి.డి.పి. ఓ లు, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్
## - పోలీసులకు మరియు జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం రోజు ఉదయం 9:15 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్.సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అనాది కాలం నుండి తెలంగాణకు అత్యంత వైభవమైన చరిత్ర ఉంది. అఖండమైన వారసత్వం ఉంది. దేశంలోనే పేరు పొందిన శాతవాహన చక్రవర్తుల పాలనకు తొలి మూలాలు తెలంగాణలోనే ఉన్నాయి. తెలుగు తత్వానికి తెలంగాణ అస్తిత్వానికి ఆకృతి ఇచ్చిన కాకతీయ నిర్మాణాత్మక ప్రజారంజక పాలనకు పునాదులు తెలంగాణలోనే ఉన్నాయి. ఇలా గొప్ప చారిత్రాత్మక వారసత్వం, మహోన్నత పాలన విధానాలకు కొలువైన తెలంగాణ, సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి పట్టుదలతో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన సువిశాల భారతదేశంలో అంతర్భాగంగా మారి రాచరిక పరిపాలన నుండి ప్రజలచే పాలించబడే ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందింది. ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం అన్నారు.ప్రజాపాలన ప్రభుత్వం అనగా ప్రజలచేత, ప్రజలకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తూ.., ప్రతి పల్లె, ప్రతి వాడ, ప్రతి ఇంటి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడం ప్రజాపాలన ప్రధాన ధ్యేయమని, ఇది "ప్రజల పాలన" అనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో నీతిగా నిజాయితీగా విధులు నిర్వహించి వనపర్తి జిల్లా పోలీసుకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, కొత్తకోట సీఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సిసిఎస్ సీఐ,రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది,కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# శాయిగూడెంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

ఆలేరు సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) ఆలేరు మండలం శాయిగూడెం గ్రామంలో సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు స్వాతంత్ర్యం లభించిన చారిత్రక రోజు అని,ఆ నిరంకుశ రజాకార పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామటికారి కృష్ణ,బీజేపీ సీనియర్ నాయకులు బైరి



నర్సయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి కుండె గణేష్,కార్యదర్శులు ప్యారపు శివకృష్ణ,బీమగాని సంపత్ గౌడ్,యువమోర్చా అధ్యక్షుడు చింతకింది శ్రీధర్,గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల లోపు పిల్లలకు సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తాం..

## - వి.రజిని న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)బుధవారం వనపర్తి జిల్లాలోని జువైనల్ జస్టిస్ బోర్డును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జువైనల్ జస్టిస్ బోర్డ్ లో ఏర్పరిచిన లీగల్ సర్వీసెస్ క్లినిక్ లో ఉన్న పానల్ లాయర్ శిరీష్ చంద్ర మరియు పారా లీగల్ వాలంటీర్లు శ్రీనివాస్ రెడ్డి మరియు మద్దిలేటి లకు సలహాలు సూచనలను ఇచ్చారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలకు సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ మరియు జస్టిస్ జువైనల్ బోర్డు ఫుల్ అడిషనల్ చార్జ్ శ్రీమతి బి. శ్రీలత పాల్గొన్నారు.





# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 17(నిజంచెపుతాం) మండలంలోని సాధువెల్లి గ్రామానికి చెందిన మార్గం చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకె ప్రసాద్ పరామర్శించి,రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మరియు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత అయిలయ్య సహకారంతో 50 కిలోల బియ్యాన్ని వారి



కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పులుగం రవికుమార్, డొంకెన గణేష్,కొంగరి నరహరి,గుజ్జుక రవికుమార్,మ్యాక వెంకటేష్ కటకం జ్ఞానేశ్వర్,బేతి శ్రీనివాస్,దుబ్బాసి కుమార స్వామి,ఇంజ గణేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫా మోడల్ పాఠశాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

డిండి సెప్టెంబర్ 17 నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలోని అల్ఫా మోడల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భారతి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నిజాం



పాలన నుంచి విముక్తి పొందిన రోజు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం ప్రకాష్, సినీ, లింగమయ్య, భార్గవి, కీర్తి, మహాజున, పూజ, సంధ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటా చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి పార్టీని తిప్పి కొట్టండి

**- కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణను భారత్ లో విలినం చేశారు**
**- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**



వలిగొండ సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ-సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పార్టీ నూతన ఆఫీస్ స్థలంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాలు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పీడిత తాడిత, వ్యవసాయ కూలీలు, కార్మికులు అనేకమంది ఈ పోరాటంలో నైజాముకు వ్యతిరేకంగా పోరాడడం జరిగింది. భూమికోసం ,భుక్తి కోసం జరిగిన పోరాటంలో 4500 మంది ప్రాణాలు అర్పించారు. 3000 గ్రామాలు గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసుకొని గ్రామాలను కాపాడుకోవడం జరిగింది. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన కమ్యూనిస్టు యోధులు అని అన్నారు. కావాలని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర పోరాటంలోగాని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోగాని ఎక్కడ కూడా ఇసుమంత పోరాటంలో పాల్గొనని దాఖలాలు కూడా లేని పార్టీ ఇవాళ బీజేపీ వాళ్లు మతానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఎర్రజెండా పార్టీలను ధ్వంసం చేయాలని పూనుకున్నారు. ఇలాంటి దృశ్చర్యలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వానికి హితావుపలికారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వలిగొండ ప్రాంతం కూడా ఒక పోరాట కేంద్రంగా పనిచేసిందని నైజాం నవాబు రజాకారులకు వ్యతిరేకంగా వేములకొండ, అరూరు, పులిగిల్ల, సుంకిషాల అనేక గ్రామాలలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన దాంట్లో కమ్యూనిస్టు పార్టీ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. ఆరూరు గ్రామంలో సాయిధ పోరాట స్తూపాల వద్ద నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, నరిగే యాదయ్య, బొడిగ సుదర్శన్, కట్ల యాదగిరి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి, సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, బత్తుల బిక్షపతి, యాస జనార్దన్ రెడ్డి, సలిగంజి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ

**- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య**



మునుగోడు సెప్టెంబర్ 17 (నిజం న్యూస్): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ 17 సెప్టెంబర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నిజాం మెడలు వంచి హైదరాబాద్ రాజధానిగా స్వాతంత్ర ఫలాలని అందించారు.అనంతరం భారత యుగపురుషుడు కలియుగ దైవం భారతమాత ముద్దుబిడ్డ విశ్వ గురువు మన ప్రధానమంత్రినరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వ గురువు దిశగా నిరంతరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు సిద్ధాంతాన్ని ప్రతి చిట్టచివరి పౌరునికి సంక్షేమ పథకాలు అందించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళల హెల్త్ క్యాంప్



ఆలేరు సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి నందు డాక్టర్ స్వప్న రాథోడ్ గైనకాలజిస్ట్ ఆధ్వర్యంలో స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ పథకంలో భాగంగా మహిళల కోసం హెల్త్ క్యాంప్‌ను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ క్యాంపును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ క్యాంపులో ఆర్పీలు,స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొని వైద్య సేవలు పొందారు.మహిళలలో ఆరోగ్య జాగృతి పెంపొందించడంలో ఈ శిబిరం కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు.

## రేవణపల్లి గ్రామంలో దుర్గామాత కర్ర పూజ కార్యక్రమం



భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్17:(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రేవణపల్లి గ్రామంలో రెండవ వార్డు లోని కొత్త నరసింహస్వామి కాలనీలో దుర్గామాత పండుగకు ముందు నిర్వహించే సాంప్రదాయ కర్ర పూజ కార్యక్రమం ఈరోజు ఉదయం ఎంతో ఘనంగా, ఉత్సాహంగా, భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ దుర్గా పూజ ఉత్సవాల సన్నాహాల్లో ఇది ఒక ముఖ్యమైన ఘట్టం. ఈ కార్యక్రమంలో అలంకరించిన కర్రని పూజ చేసి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు నూనె వెంకటేష్, నూనె సాయి, జక్కి పరమేష్, దుబ్బాక శేఖర్, దుబ్బాక భాస్కర్, కొమ్ము రవి, బొడ్డు సునీల్, జక్కి యాదగిరి, ఎర్రవాల గిరి తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ లో ప్రజా పాలన వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్ఐ జె జగన్**




సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్17, (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సెప్టెంబర్ 17 ప్రజా పాలనలో భాగంగా స్టేషన్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు ఎస్సై జె జగన్,అనంతరం జాతీయ గీతాన్ని పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి ఆలపించారు.ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ మరియు సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి కాపీ నీ బండారి రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేసిన ఉప్పల్ ఎమ్మార్వో వాణీ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) ఇటీవల మరణించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కి అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన తీర్మాన కాపీ నీ వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఉప్పల్ ఎం ఆర్ ఓ వాణీ రెడ్డి అధికారులు"ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు బండారి రాజిరెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు అందించిన నిరుపమాన సేవలను స్మరిస్తూ, 2025 ఆగస్టు 31వ తేదీన తెలంగాణ శాసన సభ ఘనంగా నివాళులర్పించింది అనిమాజీ సభ్యులు శ్రీ బండారి రాజిరెడ్డి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."అను సంతాప తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించి బండారి రాజిరెడ్డికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొద్దిసేపు మౌనం పాటించింది అని ఆ లేఖలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## ఇస్రోలో చేసిన అంశాలు విద్యార్థులకు అందించాలి

**- కలెక్టర్ సిక్తపట్నాయక్**



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( నిజం చెపుతాం)ఇస్రోను సందర్శించిన ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో అక్కడి అంశాలు విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సిక్త పట్నాయక్ సూచించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా సి వి రామన్ సైన్స్ ఫోరమ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలుసుకొని ఇస్రో సందర్శనకు అనుమతి ఇచ్చినందుకు జ్ఞాపికను అందించి కృతజ్ఞతలు తెలిపారు.. ఇస్రో సందర్శన వివరాల గూర్చి ఫోరమ్ సభ్యులు కలెక్టర్ కు వివరించారు.. సైన్స్ ఫోరమ్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరిగేలా కార్యక్రమాలు రూపొందించి అమలు చేసేందుకు తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇస్రో పర్యటన విజయవంతం గా పూర్తి చేయడం పట్ల సైన్స్ ఫోరమ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ గోవిందరాజులు, సి వి రామన్ సైన్స్ ఫోరమ్ అధ్యక్షులు కనకప్ప, ఉపాధ్యక్షులు వార్ల మల్లేశం ప్రధానకార్య దర్శి రాములు, యాదయ్య శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యమ క్రీడల నుండి నారాయణపేట మండల విద్యాధికారి బాలాజీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( నిజం చెపుతాం)బుధవారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ఎంపిక అండర్ 14, 17 బాల బాలికలు కబడ్డీ వాలీబాల్ కో కో మండల స్థాయి పోటీలను నిర్వహించినారు ఈ పోటీలలో గెలుపొందిన వారు జిల్లా స్థాయికి పోవడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి బాలాజీ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ క్రీడలు శరీరానికి ఎంతో శక్తినిస్తాయని క్రీడల వల్ల ఉల్లాసము జ్ఞాపకశక్తి క్రీడల వలన శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది, గుండె బలోపేతం అవుతుంది, బరువు తగ్గుతారు, రోగనిరోధక శక్తి పెరుగుతుంది.హామానసికంగా ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి.హాసామాజికంగా జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ అలవడతాయి.హా ఇవే కాకుండా క్రీడలు సామాజికంగా, వృత్తిపరంగా కూడా లాభదాయకం. తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ నరసింహ ఎస్ ఏ, పి డి రమణ శ్రీధర్ నరసింహులు, విద్యాసాగర్ విజయకుమార్ రవి గణేష్ భాను ప్రకాష్ పర్వీన్ బేగం అనిత అత్తర్ పాషా వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన శివకుమార్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( నిజం చెపుతాం) నారాయణ పేట్ లో అభినవ్ ఫంక్షన్ హాలులో జరిగిన నారాయణ పేట్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి గారి వేడుకలు పార్టీ కార్యకర్తలు,అభిమానులు, రైతుల, మధ్య హట్టహాసంగా నిర్వహించారు.వివిధ మతస్తుల చేత ఆశీర్వచనం అందించారు.అలాగే పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని మహిళలకు చీరలు పంచారు.అలాగే బాలికలకి సైకిల్ పంపిణీ చేశారు.అలాగే రైతులకి 20 లక్షల రూపాయలు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి శివకుమార్ రెడ్డి గారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు..

## చిత్రకళ ప్రతిభతో ప్రధాని మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు

**- ప్రముఖ చిత్రకారుడు, కార్టూనిస్టు నాగార్జునపు రాము**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 17(నిజం చెపుతాం) ప్రముఖ చిత్రకారుడు కార్పొరేషన్ నాగార్జునపు రాము ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని తన చిత్రకళ ప్రతిభతో వినూత్నంగా అయోధ్యలో రామ మందిరం నిర్మించినందుకు సాక్షాత్తు ఆ రాముడే వచ్చి తనకు పుట్టినరోజు శ ు బ. ా కా ం క్ష ు ల ు తెలియజేస్తుఅభినందిస్తున్నట్లుగా చిత్రాన్ని రూపొందించి మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం):-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ విశ్వ విద్యాలయంలోతెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పరిపాలనా భవనం ముందు తెలంగాణ యూనివర్సిటీ వైస్ - ఛాన్సర్ ప్రొఫెసర్.టి. యాదగిరిరావు రిజిస్ట్రార్.ప్రో.ఎం.యాదగిరి తో కలిసిజాతీయ జెండాఆవిష్కరించినారు.అనంతరం వైస్ - ఛాన్సర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు మాట్లాడుతూ తెలంగాణా చరిత్రను మరో మలుపు తిప్పిన రోజు ఇదని శతాబ్దాల బానిస సంకెళ్లను తుంచేసిన ఉద్విగ్న సందర్భమన్నారు.భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడాది అయినా స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తున్న జాతి చేసిన పోరాటం ఫలించిన రోజన్నారు.రాజరికం పరిసమాప్తమై ప్రజాస్వామ్యం పరిఢవిల్లిన అద్భుత పరిణామమే ఈరోజుకున్న ప్రాధాన్యత అన్నారు.సెప్టెంబర్ 17 తెలంగాణా సమాజం నిజాం కబంద హస్తాల నుంచి విమోచన పొందిన రోజన్నారు.ఈ దేశం భారతదేశం అని గర్వంగా ప్రతీ తెలంగాణా పౌరుడు నినదించిన తారీఖు సెప్టెంబర్-17 అని అభిప్రాయపడ్డారు.అందుకే తెలంగాణా చరిత్రలో ఈ తేదీ సువర్ణాక్షరంగా లిఖితమైందన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్.డా.ప్రవీణ్ మామిడాల,డైరెక్టర్ ప్లేస్మెంట్ సెల్ డాక్టర్ నాగరాజు పాత, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్. శాంతాబాయి,డైరెక్టర్.పి.ఆర్ ఎ.డాక్టర్.ఏ.పున్నయ్య పిడి డాక్టర్ నేత తెలంగాణ విశ్వవిద్యాలయ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరభద్ర ఆలయంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవము

**- ముఖ్య అతిథి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)శ్రీనివాసపురంలో శ్రీ విరభ్రమేంద్ర స్వామి దేవస్థానం లో విశ్వకర్మ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్ పాల్గొన్నారువిశ్వకర్మ సంఘం అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ చారి రామచంద్ర చారి కోటేశ్వర చారి కుమార్ చారి నాగరాజు చారి శ్రీనివాస్ చారి,కాసోజు నర్సింహ చారి వారి ఇతర కమిటీ సభ్యులుతో కలిసి పాల్గొనటం జరిగింది.



# తెలంగాణ రైతంగ సాయుధ పోరాట అమరుల త్యాగాలు చిరస్మరణీయం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం):-నిజామాబాద్ జిల్లా లో ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ మహోజ్వల పోరాటం తెలంగాణ రైతంగ సాయుధ పోరాటమని అమరుల త్యాగాలు మరువలేనివిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) మండల కార్యదర్శి.బోశెట్టి మురళి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం సిద్దిస్తే హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం చేయకుండా నిజాం నవాబ్ ఈ ప్రాంతాన్ని పరిపాలిస్తూ ప్రజల మాన ప్రాణాలను హరిస్తు,దోపిడీ,దౌర్జన్యం, బానిసత్వం,వెట్టిచాకిరీ చేయించుకునే వాడని,దేశ్ ముఖ్ ల,భూస్వాముల, జాగీర్దార్ల,జమీందార్ల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్న తరుణంలో 1947 సెప్టెంబర్ 11న కమ్యూనిస్టు అగ్రనాయకులు రావి నారాయణ రెడ్డి,బద్దం ఎల్లా రెడ్డి,ముఖ్దుం మొయినోద్దీన్ గార్లతో పాటు తదితరులు రైతంగ సాయుధ పోరాటానికిపిలుపునివ్వడంతో ఈ ప్రాంత ప్రజలు చైతన్య వంతులై నిజాం నవాబ్ ను వారి తాబేదార్ లైన రాజకార్ పోలీసు మూకలను ఎదిరించి వీరోచిత పోరాటం నిర్వహించడం మూలంగా 1948 సెప్టెంబర్17 న హైదరాబాద్ స%శీ%స్థానాన్ని భారత దేశంలో విలీనం చేశాడని,ఆ మహత్తర పోరాటం లో 4500 మంది కమ్యూనిస్టు లు ప్రాణాలు కోల్పోయారని వారి అమరత్వం చిరస్మరణీయమని,10 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులకె దక్కింది అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు రాజేందర్ శకుంతల మోహన్ కిషన్ వనిత పోచయ్య పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికపై సన్నాహక సమావేశం

**- హాజరైన శ్రీ నగర్ కాలనీ ఇంఛార్జి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ , %దీ=వా% పార్టీ నాయకులు మహేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హాజరైన పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్న ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ అహమద్, అబ్బు ఖాన్, మోహన్, మధుకర్ యాదవ్, నర్సింగ్ గౌడ్, మారుతి, రాములు, కవిత ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి జేరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ తో ఆటలు సరికాదు.తక్షణమే పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి.




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా,విద్యార్థుల భవిష్యత్ తో ఆటలాడడం సరికాదని (పిడిఎస్ యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లోని ,భగత్ సింగ్ భవన్ లో (పి డి ఎస్ యు) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఉచిత విద్య భావాన్ని పాలకవర్గ పార్టీలు అర్థం చేసుకోవాలి. దాదాపు 15 లక్షల విద్యార్థుల జీవితాలకు ప్రత్యక్ష సంబంధం కలిగిన అంశంపై ప్రభుత్వం వేగంగా నిర్ణయం తీసుకోవాలి. అలాకాకుండా విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి సరైనది కాదు. విద్యార్థులు జీవితాలపై ప్రభావం చూపే స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల పై గత ప్రభుత్వ సాకుతో రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు.తెలంగాణలో స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ పథకం మీద ఆధారపడిన విద్యార్థుల విద్యా భవిష్యత్ ను గాలిలో దీపాలుగా మార్చరని అన్నారు. ప్రైవేట్ డిగ్రీ , ఇంజనీరింగ్ ,నర్సింగ్ కాలేజీల యాజమాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురై కళాశాలల బందుకే పిలుపునిచ్చిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్నది. 8600 కోట్ల బకాయిలు పెండింగ్లో ఉంటే , కేవలం 600 కోట్లు మాత్రమే విడుదల చేస్తామండడం సరైనది కాదని, విద్యార్థుల కోణంలో ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా పెండింగ్ లో ఉన్న 8600 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలకు ఎంపికలు



ఊర్కొండ న్యూస్ 17 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల్ ఉర్కొండ పేట జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ మండల స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల క్రీడాకారుల ఎంపిక శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మమ్మద్ అబ్దుల్ రహీం. ఇతర ప్రధానోపాధ్యాయులు.ఎంఈఓ శంకర్ నాయక్. ఎంపీడీవో కృష్ణయ్య. ఎంపీవో లక్ష్మణ్ నాయక.లాంచనంగా ప్రారంభించి మాట్లాడుతూ చదువు ఒక్కటే విద్యార్థికి పరమావధి కాదని, విద్యతో పాటు శారీరక, మానసిక దృఢత్వం ఉన్నప్పుడే ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యం సాధించగలరన్నారు. దీని కోసం క్రీడా నైపుణ్యాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ పోటీలకు మండలంలో అన్ని పాఠశాల నుండి సుమారు100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు బృందం. వ్యాయామ ఉపాధ్యాయులు. ప్రకాష్. జగన్. పురంచంద్ ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ పేట క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు

# హెచ్ఎంటి నగర్ పార్కులో ప్రతిరోజు జాతీయ గీతాలాపన




**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి ఎంపీ ఈటెల నటులు సుమన్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)నాచారం డివిజన్ పరిధిలోని హెచ్.యం.టీ నగర్ లోని హెచ్.యం.డి.ఏ పార్క్ లో హెచ్.యం.టీ నగర్ ఫ్రెండ్స్ టీమ్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం 07.45 ని.లకు జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని జాతీయ పతకాన్ని ఆవిష్కరించి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రముఖ సినీ నటుడు సుమన్ స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి యం.బి.సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ తాడురి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, హెచ్. యం.టి. నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వంగూరి అంజి యాదవ్ ఎన్నిక



నాగారం సెప్టెంబర్17. నిజం చెప్పుతాం నాగారం నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా వంగూరి అంజి యాదవ్, ఉపాధ్యక్షులుగా నీరుడు జోసెఫ్, ప్రధాన కార్యదర్శిగా పోర్ల మహేందర్ యాదవ్, కోశాధికారిగా యలమ కంటి నరేష్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రమేష్, లక్ష్మణ్, మహేష్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం



నేరేడుచర్ల, సెప్టెంబర్ 17/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల బిజెపి పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారంపట్టణ మండల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం వచ్చిన సంవత్సరం తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆర్మీ ని పంపి అప్పటి నవాబు జిన్న సైన్యాన్ని ఓడించి తెలంగాణ ను సెప్టెంబర్ 17 న భారతదేశంలో విలీనం చేయడం జరిగినది. రజాకారుల పాలనలో తెలంగాణకు స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది వీరులు పోరాడి అమరులైనారు వారందరికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, పార్తనబోయిన విజయ్ కుమార్ యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ కొప్పుల రాంరెడ్డి, వీరబాబు, పుల్లెంల సతీష్, ఉరిమిళ్ళ రామ్మూర్తి, జగతయ్య , ఆఫీస్ ఇంచార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ కోదండ రామాలయంలో భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకాలు



నేరేడుచర్ల, సెప్టెంబర్ 17 /నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా బుధవారముఅత్యంతభక్తిశ్రద్ధలతోపంచామృతాభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఆలయం మండపంలో ఉత్సాహ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి విశ్వక్సెనపూజ,పుణ్యాహవాచనము, అర్చన, పంచామృతాభిషేకాలు అత్యంత వైభవంగా వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, మాశెట్టి సైదయ్య, చిత్తనూరి సత్యనారాయణ, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, రవీందర్ రెడ్డి, మన్నెంగురువయ్య, కొణతం చిన్న సీతారామరెడ్డి, తాటికొండ శ్రీరామ్ రెడ్డి,తాటికొండ నర్సిరెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కుంకు చిన్నయ్య, గొల్ల సుధాకర్, జెట్టి వెంకన్న, కొణతంచిన్న లచ్చిరెడ్డి, పొల గాని భరత్, వెంకట్ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సాయుధ పోరాట యోధులకు నివాళులు

**బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు..**



గరేడేపల్లి సెప్టెంబర్17 నిజం చెపుతాం న్యూస్నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్ను దేశంలో విలీనం చేశారని సేవా పక్వాడ్ మండల ఇంచార్జ్, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు గుర్తు చేశారు. బుధవారం మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లతో కలిసి మండలంలోని పొనుగోడు గ్రామంలో నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు దాసరి లింగన్న, బిల్లా సైదయ్య, వాసిరెడ్డి సత్యనారాయణ, కటకం మట్టయ్య, ఆవుల సీతారామయ్య, ప్రతి కంఠం వెంకటరాజు, అలుగుబెల్లి వీరారెడ్డి, ప్రతి కంఠం సూర్యం రాజు, చింతకుంట్ల వెంకటరెడ్డి, బోధ అప్పిరెడ్డి, బోధ కృష్ణారెడ్డి స్మారకస్తుపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రజాకార్ల ఆకృత్యాలకు ఎదురొడ్డి నిలిచి వారిని తరిమి కొట్టిన వీర చరిత్ర పొనుగోడు గడ్డదన్నారు. ఎంతో పోరాట స్ఫూర్తిని సలిపి నిజాం రజాకార్లను తరిమికొట్టి తెలంగాణకు స్వతంత్రానందించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి సేవలకు గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జెనిగల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల ఇంచార్జ్ తాళ్ల నరేష్, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల జైలు శిక్ష.

**- వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 17/నిజం చెపుతాం న్యూస్:మైనిర్ బాలిక పై అకృత చర్యలతో పైచాచ్చిక ఆనందం పొందిన వ్యక్తి కి 20 సంవత్సరాల జైలు శిక్ష - రూ.25 వేల జరినామా విధించిన సూర్యాపేట జిల్లా న్యాయ స్థానం, స్పెషల్ సెషన్స్ పోక్సో కేసుల విచారణ న్యాయస్థానం జడ్జి లక్ష్మి శారద .నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో 2018 సం.లో నమోదైన పోక్సో కేసు.నేరేడుచర్ల మండలం రామాపురం గ్రామానికి పరికే నవీన్ అనే 28 సంవత్సరాల వ్యక్తి పై నేర నిరూపణ కావడం తో మంగళవారం సూర్యాపేట జిల్లా న్యాయ స్థానం నిందితున్ని దోషి గా నిర్ధారస్తూ 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు 25000 రూపాయల జరినామా విధిస్తూ తీర్పు వెల్లడించారు. అలాగే భాధితురాలు కు 2 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలి అని పేర్కొన్నారు. వివరాలలో కి వెళితే నేరేడుచర్ల మండలం రామాపురం కేంద్రానికి చెందిన భాధితురాలి తల్లి నాయొక్క 8 సంవత్సరాల కూతురిపై అత్యాచారం జరిగినది అని నరెడుచర్ల పోలీస్ స్టేషన్ లో 14/10/2018 నాడు ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు పై నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ నందు కేసు పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి అదే గ్రామానికి చెందిన పరికె నవీన్ ను నిందితుని గా చేర్చి కోర్టు లో హాజర్ పరిచి అనుమానితుణ్ణి పై నేర అభియోగ పత్రాలు దాఖలు చేశారు. విచారణ న్యాయ స్థానం 15 మంది సాక్షులను విచారించి నిధితున్ని నేరస్తునిగా నిర్ధారణ చెసి పై విధంగా తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తరుపున అదనపు %భ్రా% కె లింగయ్య వాదించారు. సహాయకులు గా లైజర్ ఆఫీసిర్ శ్రీకాంత్, కోర్టు %జూ ఎ% నాగేశ్వరరావు ఉన్నారు. బాగా పని చేసిన సిబ్బంది కోదాడ %ణుశ్రా% శ్రీధర్ రెడ్డి, హుజుర్నగర్ %జ×% చరమంద రాజు, %వా×% రవీందర్ లను, కేసును ఎప్పటికప్పుడు సమన్వయం చేసిన భరోసా సెంటర్ సిబ్బంది జ్యోతి అందరినీ ఎస్పి నరసింహ ఐపిఎస్ అభినందించారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

కోదాడ రూరల్, సెప్టెంబర్ 17 ( నిజం చెపుతాం ) గణపవరం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి %వా% జీవిత రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి జాతీయ జెండా ను ఎగరవేశారు. అనంతరం 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభవమైన సందర్భంగా పురస్కరించుకొని గణపవరం గ్రామ ప్రజలందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇర్ల సీతారామి రెడ్డి,సింగారెడ్డి హిమబిందు, సుమన్ రెడ్డి, %జుఇ% ఎంపీటీసీ %జు% నారపరెడ్డి,%జీ% నాగ ప్రసాద్, %దీ% చిన కోటయ్య,%భ్రా% సత్యం,%ఎ% వెంకటేశ్వర్లు,%దీ% మధు, ఎర్ర కొండలు,%ఖ% భీముడు, %ఖ% రవి. ఇర్ల శశి వర్ధన్ రెడ్డి, బండి సత్యం, %వా ఖ% మన్సూర్ అలీ, దుర్గయ్య.,సైదులు, బంగారయ్య, సైదులు.%ఖ% నాగరాజు, జైపాల్, నారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఇతర గవర్నమెంట్ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# తెలంగాణ విమోచన దినోత్సవంను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**- కొండ హరీష్ గౌడ్**



హుజూర్ నగర్ సెప్టెంబర్ 17 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ -17, తెలంగాణ విమోచన దినోత్సవం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా అధ్యక్షులు అంకతి అప్పయ్య మరియు పొనుగుపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంకతి అప్పయ్యమాట్లాడుతూ ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా ఆనాడు నిజాం పరిపాలనలో జరిగినటువంటి ఆకృత్యాలు దాడులు నాటి పరిస్థితులు మరియు సెప్టెంబర్ -17 విశిష్టత గురించి వివరించడం జరిగింది. ఆనాడు కొన్ని వేలమంది చేసినటువంటి పోరాటాల ఫలితంగా నేడు మనం ఆనందంగా జీవిస్తున్నామని తెలిపారు అదేవిధంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న మన భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే నాటి ప్రధాని నెహ్రూ కారణంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కాకుండా స్వతంత్రంగా ఉన్న పక్షంలో సుమారు 13 నెలలు పాటు ఇక్కడున్నటువంటి ప్రజలను నాటి నిజం రాజు చిత్రహింసలు పెట్టి మహిళల పైన దాడులు చేయడం లాంటి చాలా అకృత్యాలకు పాల్పడడం జరిగింది. నాటి రాక్షస నైజాం సర్కారు నుంచి విముక్తి కోసం 1948 సెప్టెంబర్ 13న నాటి ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ప్రకటించి భారతదేశ సైన్యాన్ని హైదరాబాద్ సంస్థానం నలువైపులా మోహరించి సెప్టెంబర్ 17న నిజం రాజు మెడలు వంచి మన తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసి మనకు విమోచనం కల్పించడం జరిగింది. నాడు ఉపప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారు లేనట్లయితే నేటి మన తెలంగాణ మరో పాకిస్తాన్ లాగా తయారయ్యి మనము ఇప్పటికీ కూడా చాలా రకాల ఇబ్బందులు పడుతూ ఆకలికి అల్లాడి పోయే వాళ్ళము అని తెలిపారు. ఈ సందర్భంగా పటేల్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ కార్యదర్శి చుక్క హరీష్, గుగులోతు రవి, మురళి, పొందూరి శ్రీనివాసరావు, కొండ వెంకటేశ్వర్లు, కల్లూరి నితిన్, ఐల వీరయ్య, ప్రదీప్ మరియు స్థానికులు పాల్గొన్నారు

# మార్కెట్ హమాలి కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

**- జడ శ్రీనివాస్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు**



హుజూర్ నగర్ సెప్టెంబర్ 17 నిజం చెప్పుతాం న్యూస్ హుజూర్నగర్ మార్కెట్ హమాలీల సమస్యల పరిష్కరించాలని ప్రధానంగా మార్కెట్లో పనిచేస్తున్న హమాలీలకు ఈఎస్ఐ. పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అన్నారు హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ కి హమాలీలతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనేక సంవత్సరాలుగా వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న అమాలి కార్మికులకు ఇదే ఆవరణంలో ఈఎస్ఐ హాస్పిటల్ నడుస్తున్నప్పటికీ కానీ హమాలీలకు ఆ అవకాశం లేకుండా పోయిందని ఆయన ఆవేదన చెందరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యలు సౌకర్యాల పైన దృష్టి సారించాలని వారికి కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయాలని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ హామాలి యూనియన్ నాయకులు బెల్లంకొండ రామ్మూర్తి.. పొనుగోతు గోపి చక్రాల వెంకన్న దారావత్ అంజయ్య బోనవతు సైదులు బోనావత్ వీరబాబు బొల్లం కోటేశ్వరరావు తేజ వత్తు నాగేష్ గణపవరం సైదులు పి మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రధాని నరేంద్రుడి జన్మదినోత్సవ వేడుకలు..



గరేడేపల్లి సెప్టెంబర్17 నిజం చెపుతాం న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడి జన్మదిన వేడుకలను బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలో భాజపా మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా పక్వాడ మండల ఇంచార్జ్ పోకల వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కటింగ్ చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరాధ్య దైవం నరేంద్రుడి సారాధ్యంలో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా దేదీప్యమానంగా వెలగబోతుందన్నారు. గత 12 సంవత్సరాలు నుంచి అత్యద్భుతమైన పరిపాలన అందిస్తూ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భారతదేశము యొక్క జిడిపిని పెంచడమే కాకుండా పటిష్టమైన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా దేశం ఎదగడానికి కృషి చేశారని కొనియాడారు. భారతదేశం ప్రపంచంలో బలమైన శక్తిగా ఎదిగిందని, మన రక్షణ వ్యవస్థ నేడు ప్రపంచంలో బలమైన శక్తిగా మారిందన్నారు. దుష్ట ఖాన్ గ్రేస్ కుయుక్తులను తిప్పికొడుతూ కరోనా మహమ్మారిని తరిమేసినట్టు పాక్, అమెరికా, బంగ్లా, చైనా దేశాలకు దీటైన జవాబు ఇచ్చి అందరి మన్నల్ని పొందిన ప్రధాని నరేంద్రుడికి దీర్ఘాయుష్షను ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలొ ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్, తాళ్ల నరేష్, నర్సింగ్ నాగ సైదులు, కాంపాటి రాజు, శివ తదితరులున్నారు..

# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంఎస్ టి యు నూతన కార్యవర్గం సమావేశం



కె వెంకటేశ్వరరావు | చేపూరి నరసింహారావు | జక్కుల జయరాం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 17 నిజం చెప్పుతాం న్యూస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) హుజూర్నగర్ మండల కార్యవర్గాన్ని బుధవారం ఎస్టియు భవన్లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కర్నెవెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చేపూరి నరసింహారావు, ఆర్థిక కార్యదర్శిగా జక్కుల జయరాం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్ శ్రీనివాసరావు ప్రకటించారు. జిల్లా కౌన్సిలర్లుగా అత్తి వెంకటేశ్వర్లు, షేక్ మాపాష, పాలూరు అంజయ్య, కె వి సత్యనారాయణ ఎన్నికయ్యారు.

వీరితోపాటు మరో 20 మంది సభ్యులతోమండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్నె వెంకటేశ్వరరావు, చేపూరి నరసింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అన్నివేళల అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. వేతన సవరణను అమలు చేయాలని, పెండింగ్ డి ఎ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

# బూరుగడ్డ దేవాలయంలో పుష్పార్చన కార్యక్రమం



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 17 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో బహుళ ఏకాదశి సందర్భంగా 35వ సహస్ర నామ పాల పుష్పార్చన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమాన్ని చీకులు లింగయ్య ధర్మపత్ని కనకమ్మ దంపతులు గోపాలపురం వాస్తువులు చేయించినారు తదనంతరం అన్న ప్రసాద వితరణ కీర్తిశేషులు కొత్త కృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా ధర్మపత్ని అపర్ణ దంపతులు హుజూర్ నగర్ వాస్తవ్యులు ఈ కార్యక్రమం చేయించినారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య ధర్మకర్తలు తెలిపిశెట్టి హరీష్ కుమార్ కోలా కృష్ణ ప్రసాద్ గంధం అంజయ్య వేముల నరసింహారావు పెనుబల్లి హనుమంతరావు మేరకు కవిత మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమార్ చార్యులు ఉపేంద్రరావు జగని శంబయ రామినేని సత్యనారాయణ లక్ష్మీనారాయణ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# “తెలంగాణ ప్రజా పాలన దినోత్సవమును”



నేరేడుచర్ల, సెప్టెంబర్ 17/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ%శీ%పురస్కరించుకొని తేది: 17.09.2025 నాడు కమిషనర్ శ్రీ యడవెల్లి అశోక్ రెడ్డి చేతుల మీదుగా పతకావిష్కరణ గావించటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా, ఆర్ పి లు ప్రజలు పాల్గొన్నారు..

# మహిళలకు మెరుగైనవైద్యసేవలు, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం



హుజూర్ నగర్ సెప్టెంబర్ 17 నిజం చెప్పుతాం న్యూస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తిమంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈనెల 17 నుంచి వచ్చే నెల 2 వరకూ సమగ్ర ఆరోగ్య ప్రచార, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. దీనిలో భాగంగా హుజూర్నగర్ 1 లోని గోవిందపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో మహిళలకు వివిధ రకాలైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సను అందించడం తోపాటుగా మహిళల్లో ముఖ్యంగా గుండెజబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లను, మహిళలు, కిశోరబాలికల్లో రక్తహీనతను గుర్తిస్తారు. క్షయవ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్యసేవలు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎం ఎల్హెచ్ హెచ్ పి ఆరచందన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పీహెచ్ఎన్ఓ నూర్జహాన్ బేగం,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ విజయశ్రీ, స్వరూప మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల యూరియా బ్లాక్ దందాను ఆపాలి

**- బి.ఆర్.ఎస్సూర్యాపేట జిల్లా అధ్యక్షులు.**
**- బడుగుల లింగయ్య యాదవ్.**



నేరేడుచర్ల, సెప్టెంబర్17/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలో రైతులు కు సరిపడా అందని యూరియా దళారులకు ఎలా అందుతుంది ఎమ్మెల్యే గన్ మెన్ లు లోడు యూరియా దందా చేస్తే, ఇక ఎమ్మెల్యే లు ఎంత దందా చేయాలి అసలు యూరియా ఎందుకు అందించలేక పోతున్నారు జిలా మంత్రులుగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గొప్పలు చెప్పుకోవడానికి తప్ప రైతుల బాధలు పట్టించుకోరా70% ఉన్న రైతుల ను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదుమార్పు అంటే ఇదేనాఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా.రైతులకు సరిపడా యూరియా అందించాలని మాబి ఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.నక్సల్స్ జనజీవనం లో కలుస్తాం అంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్చలు జరపడం లేదు ..ఇంత దుర్మార్గపు, ఒంటెద్దు పోకడ గల ప్రభుత్వాన్ని, అసమర్థ ప్రభుత్వాన్ని ఏనాడు చూడలేదు..తక్షణమే రైతులకు సరిపడా యూరియా అందించాలి.ఈరోజు నేరేడుచర్ల మండల బి. ఆర్. ఎస్. పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్.. ఈ కార్యక్రమంలో... మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, నేరేడుచర్లపిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యల్లోబోయిన లింగయ్య యాదవ్, పార్టీ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్,నాయకులు రాపోలు నవీన్ కుమార్, నాయకులు పల్లెపంగు నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు...

# కర్కాల గూడెంలో అంగన్వాడి భవనముకు భూమి పూజ చేసిన మండల అభివృద్ధి అధికారి



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 17 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)హుజూర్నగర్ మండలం కర్కాల గూడెంలో హైస్కూల్ ఆవరణలో అంగన్వాడి స్కూల్ భవనముకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగినది భారీ నీటిపారుదల మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి హుజూర్నగర్ అభివృద్ధి ప్రదాత ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మన గ్రామంలో అంగన్వాడి స్కూల్ కు శంకుస్థాపన చేయడం జరిగినది మంత్రిగారి ప్రత్యేక నిధుల నుండి 14 లక్షల రూపాయలతో ఈ భావ నిర్మాణానికి కేటాయించినారు ఈరోజు ఎంపీడీవో లావణ్య భూమి పూజ చేసినారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం ఎన్ సి సి బి డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ మచ్చ వెంకటేశ్వర్లు పంచాయితీ పంచాయతీ కార్యదర్శి గిరిజా కుమారి మాజీ ఎంపీపీ నిర్మల గ్రామ శాఖ అధ్యక్షుడు అంకత ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట్ల సైదయ్య వీరబాబు బిక్షమయ్య రఫీ రవి శ్రీను నాగచారి కాంగ్రెస్ కార్యకర్తలుకార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇబ్రహీం బాగ్ స్మశాన వాటికను సందర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య...



గండిపేట్, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం): ఇబ్రహీం బాగ్‌లోని 17 ఎకరాల గైరాన్ భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసి) గత ప్రభుత్వం కేటాయించడాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో వారు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను గ్రామానికి ఆహ్వానించి సమస్యను వివరించారు. గ్రామస్థులతో మాట్లాడిన వెంకటయ్య, “గైరాన్ భూమి అనేది కేవలం గ్రామాభివృద్ధికే వినియోగించాలి. దాన్ని ఇతరులకు లేదా సంస్థలకు లీజుకు ఇవ్వడం అన్యాయం” అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, గ్రామ ప్రజలకు రావాల్సిన హక్కును సాధించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామస్తులు ఆ స్థలాన్ని స్మశాన వాటిక కోసం వాడుతున్నట్లు గ్రామస్తులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ ఇబ్రహీంబాద్ స్మశాన వాటిక పరిరక్షణ సంఘం అధ్యక్షుడు సిరుగుమల్లె రాజు వస్తాద్, ఉపాధ్యక్షుడు వినాయక దయానంద్, సురేందర్ పటేల్, వి ఎస్ రాజు తో పాటు గ్రామస్తులు పెద్దలు సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాన్య,మధ్య తరగతి ప్రజల ఎదుగుదల కోసం ఎంతైన చేస్తాం...

**-అనీల్ కుమార్ యాదవ్.**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - రూ.5 వేల కోట్ల ఆదాయం కోల్పోతున్న...ప్రజల కోసం జీఎస్టీ రేట్ల సవరణకు అంగీకరిస్తున్నాం, జీఎస్టీ కౌన్సిల్ సభ్యునిగా ప్రజల తరుపున నిర్ణయాలు తీసుకోవడంలో ప్రముఖ పాత్ర వహిస్తాను, జీఎస్టీ రేట్ల సవరణ కోట్లాది మందికి ఉపయోగపడే కార్యక్రమం, సవరించిన రేట్లతో పెద్ద సంఖ్యలో వస్తువులు తక్కువ ధరలకు అందుబాటులోకి వస్తున్నాయి,మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు.



# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సెప్టెంబర్ 17వ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని, శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ బీరప్పగుడి వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ విమోచన చరిత్రను స్మరించుకుంటూ, ఆ కాలంలో రైతులు, మహిళలు, ప్రజలు నిఖార్సైన ధైర్యంతో నిజాం దోపిడీ, అణచివేతలకు ఎదిరించి పోరాడిన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. నిజాం పాలనలోని అన్యాయాలు, పీడనలు, సాయుధ దళాల అణచివేతకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన ఉద్యమం ఫలితంగానే ఈ నేల విముక్తి పొందిందని బీజేపీ మాజీ అధ్యక్షులు రాజు శెట్టి కురుమ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అమర వీరుల త్యాగాలను నివాళులర్పించారు.



కార్యక్రమంలో బీజేపీ నేతలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిమ్స్ వైద్యుల సహాయంతో విద్యార్థికి కృత్రిమ అవయవాలు

సోమాజిగూడ, సెప్టెంబర్ 17(నిజం చెప్తాం): రాజస్థాన్‌లో జరిగిన రైలు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన వరంగల్ జిల్లా హసనుకొండ దామెర మండలం నివాసి గుండెటి ఉమ మహేష్ కుమారుడు గుండెటి రాహుల్‌కు హైదరాబాద్‌లోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యులు కృత్రిమ అవయవాలు అమర్చారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప మాట్లాడుతూ "ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఈ అత్యాధునిక కృత్రిమ అవయవాలను పూర్తిగా ఉచితంగా అందించాము. రాహుల్ తన చదువులు కొనసాగించేందుకు, సాధారణ జీవితాన్ని గడపేందుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలియజేస్తూ". రాహుల్ కు శస్త్రచికిత్స చేసిన ఆర్థోపెడిక్ వైద్య బృందాన్ని చంద్రశేఖర్, ఆసిఫ్, లలిత్, సందీప్ లను అభినందించారు.రాహుల్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ %-% "కష్టకాలంలో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం అందించిన ముఖ్య మంత్రి కి , ఆరోగ్య శాఖ మంత్రి కి నిమ్స్ వైద్యులు, నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్పతో పాటు ఆర్థోపెడిక్ విభాగ వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాహుల్ ప్రస్తుతం రాజస్థాన్‌లోని కోటలో ఇంటర్ చదువుతున్నాడు. గత ఏడాది నవంబర్ రెండవ దీపావళి సెలవులు ముగించుకుని వరంగల్ నుండి రాజస్థాన్ వెళ్తున్న సమయంలో మధ్యప్రదేశ్‌లోని శ్యామ్‌గఢ్ వద్ద రాత్రి పన్నెండ్ గంటల సమయంలో దుండగులు రన్నింగ్ ట్రైన్ నుంచి తోసివేయగా, అతని కాళ్లపై మరో రైలు దాటింది. ఈ భయానక ప్రమాదంలో రాహుల్ రెండు కాళ్లు కోల్పోయాడు.



# శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలోని శ్రీ గాయత్రి విశ్వకర్మ శివాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవానుని యజ్ఞమహోత్సవములో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఆలయ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న కమిటీ హాల్ పనులను సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరలో ప్రారంభించి పూర్తిచేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విశ్వకర్మ దేవాలయ కమిటీ అధ్యక్షురాలు రమాదేవి, గౌరవ అధ్యక్షులు రాజేశ్వర చారి, ఫౌండర్స్ రాజేష్ చారి, బీష్మ చారి, ఉ పాధ్యక్షులు నరసింహ చారి, ఆశా కుమారి, శ్రీకాంత్ చారి, నాగబ్రమ్మం, సలహాదారులు నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి రాములు చారి, సత్యనారాయణ, భరత్ కుమార్ చారి, సాయికృష్ణ, కోటయ్య, కళ్యాణి, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీం బాగ్ స్మశాన వాటికను సందర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య...

గండిపేట్, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం): ఇబ్రహీం బాగ్‌లోని 17 ఎకరాల గైరాన్ భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసి) గత ప్రభుత్వం కేటాయించడాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో వారు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను గ్రామానికి ఆహ్వానించి సమస్యను వివరించారు. గ్రామస్తులతో మాట్లాడిన వెంకటయ్య, "గైరాన్ భూమి అనేది కేవలం గ్రామాభివృద్ధికే వినియోగించాలి. దాన్ని ఇతరులకు లేదా సంస్థలకు లీజుకు ఇవ్వడం అన్యాయం" అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, గ్రామ ప్రజలకు రావాల్సిన హక్కును సాధించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామస్తులు ఆ స్థలాన్ని స్మశాన వాటిక కోసం వాడుతున్నట్లు గ్రామస్తులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ ఇబ్రహీంబాద్ స్మశాన వాటిక పరిరక్షణ సంఘం అధ్యక్షుడు సిరిగామల్లె రాజు ప్రసాద్, ఉపాధ్యక్షుడు వినాయక దయానంద్, సురేందర్ పటేల్, వి ఎస్ రాజు తో పాటు గ్రామస్తులు పెద్దలు సంఖ్యలో పాల్గొన్నారు.



# సింగరేణి భవన్ లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం...

గండిపేట్, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం): సింగరేణి భవన్‌లో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, హైదరాబాద్ రాష్ట్రం భారత ప్రభుత్వంలో విలీనమవ్వడంలో కీలక పాత్ర పోషించి ప్రాణాలు త్యాగం చేసిన అమరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ %c% మార్కెటింగ్) టి. శ్రీనివాస్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కుటుంబానికి చేయూత స్నేహితులు

**- రూ 60వేలు, నిత్యవసర సరుకులు అందజేత**

ఇచ్చోడ సెప్టెంబర్ 17,( నిజం చెపుతాం): తోటి స్నేహితులు చేతులు కలిపారు.. అకాలంగా మరణించడంతో ఆయన కుటుంబానికి అండగా నిలిచి చేయూత ఇచ్చారు. ఇచ్చోడ ఆదేగామ(బి) గ్రామానికి చెందిన బైరీ విలాస్ (40) అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పదవ తరగతి 2000–2001 బ్యాచ్ ఇచ్చోడ జడ్పీఎస్ ఎస్ మిత్రబృందం ఇచ్చోడ లో కలుసుకున్నారు. మిత్రులందరూ తలా కొంత డబ్బులు జమ చేశారు. ఒక క్వింటాల్ 50 కిలోల బియ్యం, ఐదు కిలోల చక్కెర, కందిపప్పు , ఇతర సరుకులు తో పాటు, ఆర్థిక సహాయం రూ .60 వేలు నగదును మృతుడు విలాస్ సతీమణికి అందజేశారు. మేమున్నామంటూ బాధిత కుటుంబానికి మిత్ర బృందం భరోసానిచ్చారు. విలాస్ పవిత్ర ఆత్మ శాంతి కలగాలని కోరుతూ నివాళులు అర్పించారు. గతంలో ఆకాలంగా మృతి చెందిన భోజన్న, నాగరాజు కుటుంబాలకు కూడా ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచాము అని మిత్రులందరు తెలిపారు.

# షాద్ నగర్ సర్కార్ దవఖానలో అభిమాన నేత రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**- రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా**

షాద్ నగర్ సెప్టెంబర్ 17 (నిజం చెపుతా%శీ%) బీ తన అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నేతలు, అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం పట్టణంలోని సర్కార్ దవఖాన ఆవరణలో మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ కట్ చేసి రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ప్రజాసేవే తమ లక్ష్యమని రీతిలో, నైతిక విలువలను పాటిస్తూ రాజకీయాలలో వై. రవీందర్ యాదవ్ రానున్న రోజుల్లో గొప్ప పదవులు అనుభవించాలని ఈ సందర్భంగా పార్టీ నేతలు ఆకాంక్షించారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించడంతోపాటు, పార్టీ నేతలకు అండగా నిలుస్తున్న వై. రవీందర్ యాదవ్ కు మరో మరో మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు వీరేశం గుప్తా, లక్ష్మణ్ నాయక్, రవి యాదవ్, జూపల్లి శంకర్, పిల్లి శేఖర్, సుజీవన్, బిశ్వ రామకృష్ణ, చిన్న యాదగిరి, నందిగామ శ్రీనివాస్, రాములు, మహేష్, బాలరాజ్, శివ శంకర్, రమేష్, నరేష్, కృష్ణయ్య, రాజు తదితరులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు...



# కార్పొరేటర్ రాగం నాగేందర్‌ని నోరు అదుపులో పెట్టుకో





**-బిఆర్ఎస్ నేత మారబోయిన రవి యాదవ్.**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ ని నోరు అదుపు లో పెట్టుకొని మాట్లాడాలని శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ నేత, హైదరాబాద్ మాజీ యూత్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ అన్నారు. వ్యక్తిగత దూషణలు మాని ప్రజల గురించి పోరాడాలని సూచించారు గ్రేటర్ . బుధవారం రోజు మసీద్ బండ బీఆర్ఎస్ ఆఫీస్ లో జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు మన బస్తీ బాట కార్యక్రమం లో భాగంగా లింగంపల్లిలో గల బస్తీల తిరుగుతూ నీరు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్ మరియు ఇతర సమస్యలు ఎత్తి చూపిస్తుంటే,కార్పొరేటర్ రాగం నాగేందర్ ఆ సమస్యల మీద మాట్లాడకుండా, సమస్యల నుండి తప్పించుకోటానికి వ్యక్తిగత దూషణలకి పూనుకున్నారని అన్నారు. 2020 లో జరిగిన జీహెచ్ఎంసీ ఎలక్షన్స్ లో తనని గెలిపించింది బీఆర్ఎస్ సైనికులే అని గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. గెలిచిన వెంటనే సొంత అవసరాలకు కన్న తల్లి లాంటి పార్టీ మారి ఇప్పుడు ప్రజల సమస్యల మీద పోరాడుతున్న నన్ను మరియు బీ ఆర్ ఎస్ నాయకులని కొత్త బిచ్చగాళ్లు అని దూషణలు చేయటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు రవి యాదవ్. అధికారం లో ఉండి కూడా సమస్యల నుండి తప్పించుకొని తిరుగుతున్న కార్పొరేటర్ కి ప్రజలు తగిన బుద్ది చెప్పే సమయం దగ్గర్లో ఉంది అని హెచ్చరించి ఇప్పటికైనా వ్యక్తిగత దూషణలు మాని ప్రజల బాగు కోసం పని చేయాలి సూచించారు. పాపిరెడ్డి కాలనీ లో గల ఉండర్పస్ బ్రిడ్జి లో నీరు చేరి, ప్రజల రవాణా సౌకర్యం ఇబ్బంది అవుతుంది అని తన సొంత నిధులతో 5 సార్లు నీరు తీపించి ప్రజలకి ఆ బ్రిడ్జి ప్రజలకి అందుబాటులో తెప్పించని చెప్పారు రవి యాదవ్.మొన్న కురిసిన వర్షాలకు మళ్లీ వర్షపు నీరు చేరి ఒక వ్యక్తి అందులో పడి మరణించటం తో ప్రశ్నించినందుకు నాగేందర్ యాదవ్ వ్యక్తిగత దూషణలకు దిగారని చెప్పారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకి భయపడబోమని, పేద ప్రజల పక్షాన నిలబడి మెడలు వంచి పని చెపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కే.ఎస్.రాములు, స్వామీనాథ్, వెంకటరెడ్డి, ప్రభాకర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, గద్దం శ్రీనివాస్, సురేష్ యాదవ్, గద్ద మహేష్,గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, పవన్, స్వామి, శ్రీశైలం యాదవ్, రాజు గౌడ్, ప్రవీణ్ యాదవ్, శంకర్, మున్నా, జంగయ్య తదితరులు పాలుగొన్నారు.

# షబ్బీర్ అలీ కి స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

ఆదిలాబాద్ సెప్టెంబర్ 17,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు బుధవారం తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ సలహాదారులు షబ్బీర్ అలీ పెన్ గంగా గెస్ట్ హౌస్ లో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు . అదేవిధంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ స్వాగతం పలుకుతూ సాల్వతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లేపూల నర్సయ్య, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గిమ్మ సంతోష్, ప్రవీణ్ రెడ్డి,దేరా కృష్ణారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్మాకి ఆనంద్ రావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, యండి సద్దాం తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ సెప్టెంబర్ 17(నిజం చెపుతాం) : తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్న సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామిక వ్యవస్థలోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2022 సెప్టెంబరు 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటిస్తూ 2022 సెప్టెంబరు 16, 17, 18 తేదీలలో మూడురోజులపాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలనూ, 2023 సెప్టెంబరు 16, 17, 18 తేదీలలో ముగింపు వేడుకలనూ ఘనంగా నిర్వహించాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా సేవాలాల్ నాయక్ ఎన్నిక

ఇచ్చోడ సెప్టెంబర్ 17:(నిజం చెపుతాం) ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఎబియస్ యస్ తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా సేవాలాల్ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ అధ్యక్షుడు మాజీ ఎంపీ ఉమేష్ జాధవ్, రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, జిల్లాల అధ్యక్షులు, సంఘంలోని సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని మరింత బాధ్యతతో నిర్వర్తిస్తానని, నిబద్ధతతో, కృషితో, సమర్థతతో పనిచేస్తానని సేవాలాల్ నాయక్ స్పష్టం చేశారు. అలాగే సంఘం బలోపేతం కోసం అందరి ఆశీర్వాదాలు, సహకారం కోరుతూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# రైతులు ఎవరు అధైర్య పడవద్దు

## - తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. నిర్మల్ జిల్లా సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో భారీ వర్షాలకు తెగిపోయిన పెద్ద చెరువు కట్టను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి జరిగిన పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలతో చెరువు తెగిపోవడం బాధాకరమని, రైతులు ఎంతో కష్టపడి పంటలు సాగు చేసుకుంటున్నారని, వరి పంట పొలాల్లో ఇసుకమేటలతో నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. చెరువు మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు వివరించారు.

# కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు






ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) జిల్లా కలెక్టరేట్లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ముందుగా చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసంగిస్తూ, జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు. అనంతరం భారీ వర్షాల కారణంగా పశువులను కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయ పత్రాలను అందజేశారు. స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛోత్సవ్ – పక్షోత్సవ్' కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు.

వేడుకల అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్న చైర్మన్, ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థంగా వ్యవహరించిన జిల్లా అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ రాజేష్ మీనా, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

– ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్పష్టం చేశారు. బుధవారం సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో తెగిపోయిన పెద్ద చెరువు కట్టను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించిన ఆయన, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాగు ప్రవాహాలను దాటి చెరువు గట్టుకు చేరుకున్న చైర్మన్, కలెక్టర్ పంట నష్టంపై పరిశీలన జరిపారు. రైతుల బాధలు విన్న అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారులను కూడా మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు నష్టపోయిన సుమారు 300 ఎకరాల పంటకు సంబంధించిన నివేదికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, చెరువుగట్టుకు మరమ్మత్తులు తక్షణమే చేపడతామని తెలిపారు. రహదారి పునరుద్ధరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత త్వరగా పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్ ప్రారంభించాలి



నేరడిగొండ సెప్టెంబర్ 17(,నిజం చెపుతాం )నేరడిగొండ మండలంలో గత కొన్ని నెలలుగా మూతపడి ఉన్న ఆధార్ సెంటర్ ను పునః ప్రారంభించాలని నేరడిగొండ మండల యువకులు తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆధార్ కార్డులో ఉన్న తప్పులు సరిచేసుకోవాలన్న, కార్డు అప్డేట్ చేసుకోవాలన్న, కొత్తగా పెళ్లైన వారి ఆధార్ కార్డు బదిలీ చేసుకోవాలన్న ఆధార్ సెంటర్ కు వెళ్ళాలి కానీ గత కొన్ని నెలలుగా ఆధార్ సెంటర్ మూతపడి ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధార్ కార్డులో ఏమైనా వివరాలు నమోదు చేసుకోవలన్నా ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇచ్చోడ ఆధార్ సెంటర్ ఇటీవల తిరిగి ప్రారంభమైనా నేరడిగొండ ఆధార్ సెంటర్ ఇంకా ప్రారంభం కాకపోవడంతో ఎమ్మార్వోను ఆశ్రయించడం జరిగిందన్నారు. అలాగే మండల జనాభా ప్రాతిపదికన ప్రజల సౌలభ్యం కోసం మరో ఆధార్ సెంటర్, మీ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో.బి ర్ స్ నాయకుడు సాబ్లే సంతోష్ మరియు సింగ్, రాథోడ్ రాజశేఖర్, ఏలేటి మనోజ్ రెడ్డి, బొంతుకుల శ్రీను, కుంచపు గోవింద్, బాక్రే ప్రశాంత్, సురేష్, తగిరే చందర్ సింగ్ తదితరులు ఉన్నారు

# ఇందిరమ్మ ఇండ్లకు మేము అర్హులం కాదా

అదిలాబాద్ సెప్టెంబర్ 17, నిజం చెపుతాం) బేల మండల కేంద్రంలో స్థానిక ఎస్సి మాదిగ కులస్థులు మండల ఎమ్మార్పిస్ నాయకులతో కలిసి బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో సుప్రీటెండెంట్ జమిల్ కు అర్హులైన ఎస్సి మాదిగ కులస్థులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు కుశనాపెల్లి అంకుష్ మాట్లాడుతూ స్థానిక బేల గ్రామ పంచాయతీ లో దాదాపుగా డెబ్బై కుటుంబాలకు ఇప్పటి వరకు కనీసం ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు రాక పోవడం సిగ్గు చేటు అని అన్నారు. మొదటి విడత మరియు రెండవ విడతలో కనీసం ఒక్కరిని కూడా ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సి మాదిగ కులస్థులు ప్రతి ఒక్కరు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఇక్కడ ఉన్నరాని కాని అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవ్వరు కూడా పట్టించుకోవడం లేదని ఈ విషయం పై జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎనగంటి షీలా బాయ్ అల్లగొండ భూమన్న పోలేవార్ రాజక్క ఫర్లవర్ అనిల్ వెంకటి దీపక్ ఏముర్లవర్ మంగళ తదితరులు పాల్గొన్నారు.




# సెప్టెంబర్ 17 విలీనం కాదు, విమోచన కాదు, ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమే...

## - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అదిలాబాద్ జిల్లాలి కార్యదర్శివర్గ సభ్యులు జగన్ సింగ్




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం వీరోచితంగా పోరాడి తమ అమూల్యమైన 4000 ప్రాణాలను బలి తీసుకున్న రోజు సెప్టెంబర్ 17 విలీనం కాదు, విమోచన కాదు, ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగన్ సింగ్ అన్నారు. ఈరోజు కొమరం భీమ్ భవన్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను ఇస్తూపానికి నివాళి అర్పించిన అనంతరం జగన్ సింగ్ మాట్లాడుతూ భూస్వామ్య, రాచరిక బానిసత్వం పై తిరగబడి, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిందే వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని మట్టి మనుషుల పోరాటం అది ఎట్టి మనుషుల ఆరాటం అది దొరల గడీల బానిసత్వం పై ఎక్కుపెట్టిన పోరాటం అది అని. నైజాం రజాకారుల మూకల జమీందారు ఆగడాలపై సాగించిన సమరం నైజాం ప్రభు భూస్వాముల జమీందారుల రక్షకుడు జమిందారులు వేల లక్షల ఎకరాల కబ్జాదారులు గ్రామీణ ప్రాంతాన్ని రైతాంగానే తమ గుప్పిట్లో పెట్టుకున్న ఆధిపత్యం సేలాయించిన ఫ్యూడల్ రాచరికపు పండగ నీడలో ప్రజలు నరక యాతనఅనుభవించారని అన్నారు. జమీందారి విధానానికి వ్యతిరేకంగా సాగి మూడువేల గ్రామాన్ని బానిసత్వం నుంచి విముక్తి చేసి ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టి చాకిరిని రద్దుచేసి కవులు రైతులకు హక్కులు కల్పించిందని. ఈ పోరాటంలో భూమి కోసం పోరాడి అమరుడు గా తొలి భాగంగా నిలిచిన వాడే బందగి. పేద ముస్లిం రైతు 1946లో తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం కావడానికి తొలి అమృతం పొందిన వాడు దొడ్డి కొమురయ్య అని. విసునూరి దేశముకు కాల్పుల్లో అమరుడైన భూమికోసం ఐలమ్మ గొడవలు పట్టి పోరాడి కడవెండుకి చెందిన ఎర్రం రెడ్డి కొండల్ రెడ్డి చాకలి యాదగిరి లాంటివారు ఎందరో అమరులు ప్రాణాలర్పించారని అన్నారు. అలాంటి పోరాటాన్ని నేడు బిజెపి, సంగుపరివార్ మూకలు దేశంలో స్వాతంత్ర ఉద్యమాన్ని వక్రీకరించినట్లే–హిందూ, ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించే కుటిలత్వానికి ఫోన్ కొన్నదని ప్రజల పోరాటంలో సంగిపరివారికి ఏ పాత్ర లేదని అన్నారు. నెహ్రూ పటేల్ మధ్య జరిగిన రాజీ ఒప్పందంతో పటేల్ సైన్యాలు సెప్టెంబర్ 17న తెలంగాణకు వచ్చేయని నెత్తురు సుఖ కారకుండా నిజాం లొంగిపోయాడని రాజభరణాలు ఇచ్చారని కమ్యూనిస్టు యోధులను నిజాం కంటే ఎక్కువ మందిని సైన్యాలు కాల్చి ప్రజలను హింసించి జైల్లో పంపించారని అన్నారు సెప్టెంబర్ 17 విమోచనం కాదు విలీనం కాదు ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.కుమ్ర అశోక్ , సిడం సాయికుమార్. ఏ ఐ యూకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు.అయ్యో పటేల్ పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి.మడవి రేణుక టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి.ఉమ్రే నితిన్ పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు.కుమ్ర అరుణ. నాయకులు. ఆత్రం బాపూరావు.బుచ్చిరా. కొమ్ర రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో రహదారులకు మహర్దశ




నేరడిగొండ సెప్టెంబర్ 17(నిజం చెపుతాం ) నెరడిగొండ నుండి బోథ్ వరకు రేనివల్ బీటీ కొరకు రూ. 5 కోట్ల 21 లక్షలు మంజూరు డోంగర్గావ్ నుండి మన్నూర్ వయా కొల్హారి శాంతపూర్ రేనివల్ బిటి కొరకు రూ. 4 కోట్ల 40 లక్షలు మంజూరు బోథ్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా, ఎన్ని కష్టాలైన ప్రజల శ్రేయస్సే ముఖ్యమని భావించి ఈరోజు ప్రజల ఆశీర్వాదంతో బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన ప్రతీ రోజు నుంచి ఈరోజు వరకు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రతిపక్షంలో ఉన్న కూడా ఈరోజు నెరడిగొండ నుంచి బోథ్ వరకు రూ. 5 కోట్ల 21 లక్షలతో బిటి రేనివల్ మరియు గుడిహత్నూర్ మండలంలోని డోంగర్గావ్ నుంచి మన్నూర్ వయా కొల్హారి, శాంతపూర్ వరకు రూ. 4 కోట్ల 40 లక్షలతో బిటి రేనివల్ మంజూరు చేసి ప్రజల చిరకాల వాంఛలను తొలగించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే పరమావధిగా కొనసాగుతానని రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలి



ఆదిలాబాద్ సెప్టెంబర్ 17 ( నిజం చెపుతాం ) : తలమడుగు మండలంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలని స్థానిక బ్లూ భీమ్ యూత్ సభ్యులు మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజ్ మోహన్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఎక్కువగా మారుమూల గ్రామలు కలిగి ఉండడం వల్ల ఆధార్ కార్డులో ఉన్న తప్పులు సరిచేసుకోవాలన్న కార్డు అప్డేట్ చేసుకోవాలన్న కొత్తగా పెళ్లైన వారి ఆధార్ కార్డు బదిలీ చేసుకోవాలన్న ఆధార్ కార్డులో ఏమైనా వివరాలు నమోదు చేసుకోవలన్నా స్థానికంగా ఆధార్ కేంద్రం లేకపోవడం తో అన్ని పనులు వదిలేసి జిల్లా కేంద్రం లోని ఆధార్ సెంటర్ కు వెళ్లాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో రెండు మూడు రోజులు ఆధార్ పని మీదనే తిరగాల్సి రావడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు అలాగే మండల జనాభా ప్రాతిపదికన ప్రజల సౌలభ్యం కోసం ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. వీరిలో యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ శేఖర్ రూపేందర్ ప్రవీణ్ సందీప్ రూపేందర్ తరుణ్ ఉన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి - ఆడే గజేందర్



నేరడిగొండ సెప్టెంబర్ 17(నిజం చెపుతాం) సీఎం సహాయనిధి చెక్కును అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామానికి చెందిన బొచ్చే ధనరాజ్ కి చెందిన ₹ 60,000/– వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు బద్ధం పోతారెడ్డి,కుమారి పి ఏ సీ స్ చైర్మన్ మందుల రమేష్. దూర్కి మురళి గౌడ్.కార్యకర్తలు పాల్గొన్నారు

# చిన్నారులకు దేశభక్తిని పెంపొందించేలా పాటు పడాలి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించడం తో పాటు వారికి సంస్కార భీజాలు నాటడం తో పాటు దేశభక్తి ని పెంపొందించేలా పాటు పడాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. భైంసా లోని బృందావన్ గార్డెన్స్ లో ఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ అభియాన్, అంగన్వాడీ టీచర్ల శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లుల తరువాత పిల్లలకు క్రమశిక్షణ నేర్పించేది అంగన్వాడీ టీచర్లేనన్నారు. గర్భిణీలకు పౌష్టిక ఆహారాన్ని అందించడంతో పాటు,వారికి అవగాహన కల్పించాన్నారు. బాధ్యత యుతంగా విధులు నిర్వర్తించి, ప్రభుత్వ ఫలాలు పేదలకు అందేలా చూడాలన్నారు. అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. కార్యక్రమనికి హాజరైన ఎమ్మెల్యే కు సన్మానించారు. కార్యక్రమం లో సీడీపీఓ రాజశ్రీ తో సూపర్ వైజర్లు, నాయకులు పాల్గొన్నారు..

# ధర్మోర గ్రామ రెవెన్యూ ఆఫీసర్ గా బ్యాగరి సులోచన



లోకేశ్వరం, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామపంచాయతీ రెవెన్యూ ఆఫీసర్ గా బుధవారం బ్యాగరి సులోచన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శారద భాస్కర్, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, గ్రామం మాజీ సర్పంచ్ నరసయ్య శ్రీనివాసరావు మరియు రమేష్ గౌడ్, సునీల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

లోకేశ్వరం, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం )

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం నవాబు పరిపాలిస్తున్నారు. భారతదేశం అంతటా స్వాతంత్రం వచ్చిన హైదరాబాద్ సంస్థానంలో స్వాతంత్రం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. దేశం మొత్తం ప్రజలు స్వాతంత్ర ఆనందంలో గడుపుతుంటే నిజం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వం లో కూరుకుపోయారు. ఇదే సమయంలో రామానందా తీర్థ నేతృత్వంలో ఆర్య సమాజ్ ఉ ద్యమాలు కమ్యూనిస్టు ఆధ్వర్యంలో సాయిధ పోరాటాలు ఉ దృతమయ్యాయి. చివరికి భారత ప్రభుత్వం సైనిక చర్యతో నైజాం సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 18న భారత యూనియన్ లో



విలీనం చేసుకునే వరకు కొనసాగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భోజన్న, ఎంపీడీవో రమేష్, ఎంపీవో సోలేమాన్ రాజు, డిటి రవీందర్, మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)నర్సాపూర్ జీ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో "స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, అవగాహన కల్పన కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉ ంటేనే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.అనంతరం ఆసుపత్రి వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే, రోగుల అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, సూపరిండెంట్ గోపాల్ సింగ్, డా. ప్రమోద్ చంద్ర రెడ్డి, వైద్యాధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిసారంగాపూర్ మండలంలోని బీరవెల్లి, ఆలూరు గ్రామాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.బీరవెల్లి గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్



పునరుద్ధరణకు రూ.69,10,000/- (అరవై తొమ్మిది లక్షల పదివేల రూపాయలు), ఆలూరు గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణకు రూ.32,50,000/- (ముప్పై రెండు లక్షల యాభైవేల రూపాయలు) మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. ఆలూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు.ఈ పనులు పూర్తయితే గ్రామాల్లోని రైతులకు నీటి సౌకర్యం లభించి, వ్యవసాయానికి మేలు కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. నిధుల మంజూరులో కృషి చేసిన ఎమ్మెల్యే కు గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

బోనకల్,సెప్టెంబర్ 17,నిజం చెపుతాం మండల కేంద్రంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు.ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని తాహాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మద్దెల రమాదేవి,మండల పరిషత్ కార్యాలయంలో సూపర్నెంట్ మిట్టపల్లి రవికుమార్,స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పొదిలి వెంకన్న, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో పసునూరి వినయ్ కుమార్,స్త్రీ శక్తి భవన్లో ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు,ప్రభుత్వ వైద్యశాలలో వైద్య అధికారిని వేముల స్రవంతి,ఇరిగేషన్ కార్యాలయంలో డీఈఈ తమ్మారపు వెంకటేశ్వర్లు,ఆయా గ్రామ



పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

# స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ లో ప్రతి మహిళ భాగస్వామ్యం కావాలి

**- వైద్యాధికారి అంకం అరుణాదేవి**



పాలేరు, సెప్టెంబర్ 17 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ మండల కేంద్రం ఆరోగ్యకేంద్రం లో బుధవారం స్థానిక వైద్యాధికారి అంకం అరుణాదేవి మాట్లాడుతు, ఈనెల 17 వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వస్తే పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సూచన మేరకు ప్రతి యొక్క మహిళను ఈ కార్యక్రమం లో బాగాస్వామ్యం చేసేందుకు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు, మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమలను ప్రతి యొక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడి వారి కుటుంబాలను బలోపేతం చేసే లక్ష్యం ఈ కార్యక్రమన్ని ప్రభుత్వం చేపట్టి నట్లు వెల్లడించారు.మహిళాల ఆరోగ్యం పై అవగాహనా పెంచడంతో పాటు మహిళలకు సమహానుకూల వైద్య సేవలు అందిచడమే ముఖ్య ఉద్దేశముగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు.ప్రతి మహిళ వారి వారి ఆరోగ్యాలని కాపాడుకొనే ప్రక్రియలో ప్రదానంగా పోసాకారాన్ని ప్రోత్సహించడం తో పాటు వారి కుటుంబాలను బలోపేతం చేయడమే లక్ష్యం గా పనిచేస్తామని తెలిపారు. రెండు వారాలు పాటు నిర్వహించే ఈ కార్యక్రమం లో ప్రతేక వైద్య శిబిరం నిర్వహించి మహిళల పట్ల ప్రత్యేక చొరవ చూపనున్నట్లు వైద్యాధికారి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి ప్రత్యేక వైద్య నిపుణులు వస్తున్నారు. కావున అందరూ ఉపయోగించు కోగలరు.ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం చైర్మన్ గా శ్రీ యార్లగడ్డ శ్రీను ప్రమాణ స్వీకారం

బోనకల్, సెప్టెంబర్ 17: నిజంచెపుతాం శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానాల ధర్మకర్తల మండలి చైర్మన్ గా శ్రీ యార్లగడ్డ శ్రీనివాసరావు బుధవారం ఉదయం శివుని ఆలయంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ శ్రీను మండలి సభ్యులతో కలిసి శంభు లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఆలయ మహాద్వారం దేవాదాయ శాఖ అధికారులు నూతన సభ్యులందరికీ స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజ స్థంభం వద్ద శాఖ అధికారులు శ్రీనివాసరావు తో ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన పరమేశ్వరుడిని దర్శించుకోగా పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మరీదు తిరుపులు మిగతా నాయకులతో కలసి చైర్మన్ సబ్యులందనిశాలువతో సన్మానించారు.అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులుగా బాణోత్ జ్వాల, వరికుటి వెంకటి, పాసంగులపాటి అనిల్, మోదుగు మరియమ్మ, ఆచార్య పిప్పర్లపాటి వెంకటేశ్వర్లు లు ప్రమాణం స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాలి దుర్గారావు, తోటపల్లి స్వామి, గుండపనేని సుధాకర్ రావు, బీపీ నాయక్, పోటు వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, పాసంగుల పాటి కోటేశ్వరరావు,చేబ్రోలు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, యార్లగడ్డ కృష్ణయ్య, మోర్ల వంశీ, గుగులోత్ వేణు, గాలి రాము, అంతోటి వెంకటేశ్వర్లు, జయకుమారి, హైమవతి, వరలక్ష్మి, అరుణ్, అంజయ్యా, సంజీవరావు, శ్రీకాంత్, సాయినాథ్ లు పాల్గొన్నారు.



# తెలంగాణా ప్రజా పాలన దినోత్సవం

పాలేరు, కూసుమంచి. సెప్టెంబర్ 17 ( నిజం చెపుతాం న్యూస్ )మన రాష్ట్ర ప్రజలకు సక్రమమైన, పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా జరుపుకునే ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రమేష్ చే జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.మన త్రివర్ణ పతాకం మన గౌరవం, మన ఐక్యతకు ప్రతీక. ఈ



పావన సందర్భంలో కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో పాటు మండల నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, యూత్ కాంగ్రెస్ విభాగం పాల్గొన్నారు.

# పలు కార్యాలయాల్లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**- ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- పలు కార్యాలయంలో క్యాంపు కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం**

**- మున్సిపల్ కార్యాలయం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) మణుగూరు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుమండలం పలు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరు ప్రజాభవన్లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మణుగూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం పాడుతూ అందరితో కలిసి వందనములు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నదని, ప్రతి పౌరుడి అభిప్రాయానికి ప్రాధాన్యతనిస్తూ పాలనను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ప్రజా పాలన దినోత్సవం ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ వేడుకల ద్వారా ప్రజల్లో దేశభక్తి, సామాజిక చైతన్యం మరింత పెంపొందుతుందని అన్నారు.అలాగే ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల అండతో మరిన్ని అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి గీతాలు ఆలపించారు. మణుగూరు ప్రజాభవనం ఆవరణ దేశభక్తి నినాదాలతో మార్మోగింది. జెండా ఆవిష్కరణ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడగా, పాల్గొన్న ఎరందరూ ఉ త్సాహంగా హాజరయ్యారు.తాసిల్దార్ కార్యాలయంలో..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బందితో కలిసి వందనాలు అర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవం ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంలో ఒక ముఖ్యమైన కార్యక్రమమని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలుమణుగూరు: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఉదయం 9:00 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, టి. శ్రీనివాసరావు ప్రజా పాలన లక్ష్యాలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుక ప్రశాంత వాతావరణంలో, పూర్తి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విజయవంతంగా జరిగింది.మున్సిపల్ కార్యాలయంలోమణుగూరు : ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవం ప్రజాస్వామ్య విలువలను మరింత బలపరిచే రోజు అని పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శక పాలన, సకాలంలో సేవలందించేందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొని దేశభక్తి నినాదాలతో ఘనంగా వేడుకను నిర్వహించారు.

# మాస్టర్ మైండ్స్ స్కూల్ హయత్ నగర్ బ్రాంచి స్టూడెంట్స్ బిర్లా సైన్సు మ్యూజియంను సందర్శించారు

భద్రాచలం సెప్టెంబర్ 17(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దిమాస్టర్ మైండ్స్ స్కూల్ హయత్ నగర్ బ్రాంచి స్టూడెంట్స్ బిర్లా సైన్సు మ్యూజియంను సందర్శించారు.ఈ సందర్భంగా స్టూడెంట్స్ కు బిర్లా సైన్సు మ్యూజియంలో ఉన్న విశేషాలను వివరించారు.అక్కడ ఉన్న పరికరాలను స్టూడెంట్స్ ఆసక్తిగా గమనించారు.ఈ కార్యక్రమంలో ది మాస్టర్ మైండ్స్ స్కూల్ హయత్ నగర్ బ్రాంచి అడ్మినిస్ట్రేషన్ బొల్లి రమ్య మరియు టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.




# భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో కొత్త సంస్కృతి..

**- అనుకూలంగా విచారణ చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీవో డేవిడ్ రాజ్...**

**- మగ సిబ్బందిని తీసి వేయాలనే ఆదేశాలను పట్టించుకోని ప్రిన్సిపల్.**



భద్రాచలం సెప్టెంబర్ 17(నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం లో ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు తెల్లం నరేష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు, ఈ సందర్భంగా తెల్లం నరేష్ మాట్లాడుతూ భద్రాచలం చర్ల రోడ్ లో గల గిరిజన గురుకుల కళాశాల లో గత నెల రోజుల క్రితం విద్యార్థినీలు తినే ఆహారంలో వారం రోజుల నుంచి పురుగులు వస్తుండటంతో గతంలో మీడియాలో పనిచేసి, ప్రస్తుతం గురుకుల కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకునిగా పనిచేస్తూ, గత కొన్ని నెలల క్రితం బి ఆర్ ఎస్ పార్టీలో చేరి గురుకులంలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి సమాచారం అందడంతో మీడియాలో వాస్తవాలు ప్రచురించడంతో వెంటనే స్పందించిన గిరిజన గురుకుల కళాశాల సెక్రెటరీ భద్రాచలం కళాశాల ప్రిన్సిపాల్ ను, హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే, కానీ విచిత్రం ఏమిటంటే ఇంత పెద్ద సంఘటన జరిగి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తే, కనీసం భద్రాచలం ఐటిడిఏ పిఓ ఎంక్వయిరీ కి రాకుండా,గిరిజన వ్యతిరేకి అయిన ఏపీఓ జనరల్ డేవిడ్ రాజును విచారణకు పంపడం, అతను విచారణ ఏం చేశాడు ఎందుకు చేశాడో తెలియని పరిస్థితులలో తప్పు చేసిన వాళ్లకు సంబంధించి తప్పుడు రిపోర్ట్ ఉన్నత అధికారులకు పంపడం, సస్పెండ్ అయిన వారిని నెలరోజులు తిరగకమునుపే నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడైతే తప్పు చేశారని సస్పెండ్ చేశారో మరలా అక్కడే పోస్టింగ్ ఇవ్వడం అందరినీ ఆశ్చర్యాన్ని గురిచేసింది. అంతేకాకుండా ఈ జరిగిన సంఘటనకు ఎటువంటి సంబంధం లేకుండా, తన ఉద్యోగం తాను చేసుకుంటున్నటువంటి దళిత మహిళ అయినా ఒక ఫిసికల్ డైరెక్టర్ ను ఆధారాలు లేని ఆరోపణలతో డేవిడ్ రాజ్, ప్రిన్సిపల్, ఆర్ సి ఓ, ఆ రాజకీయ అధ్యాపకుడు అందరు కలిసి మూకుమ్మడిగా కుట్ర చేసి బదిలీ చేయించారని ఆరోపించారు, తప్పుచేసి సస్పెండ్ అయిన దగ్గరే మరలా పోస్టింగ్ ఇవ్వడంలో అంతర్యం ఏమిటని, పిల్లలకు పెట్టే భోజనం విషయంలో నాణ్యమైన భోజనం పెట్టాలని అన్నందుకు అసలు సంబంధమే లేకుండా ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తున్న ఒక దళిత మహిళను అన్యాయంగా బదిలీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వీటిపై పోరాటాలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేశారు.. అసలు భద్రాచలం ఐటీడీఏలో సంవత్సరాలు తరబడి ఏపీవోగా పాతుకుపోయిన గిరిజనేతరుడు డేవిడ్ రాజును వెంటనే బదిలీ చేయాలని, అతను చేసిన ఏకపక్ష ఎంక్వయిరీపై విచారణ చేయాలని తక్షణమే భద్రాచలం ఐటిడిఏ ఏపీవోగా గిరిజన చట్టాల ప్రకారం ఒక గిరిజన ఉద్యోగిని నియమించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇట్టి విషయంపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు చేపడతామని, న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం..

**- జాతీయ జెండా ఎగరవేసిన మార్కెట్ చైర్మన్..**

చర్ల సెప్టెంబర్ 17( నిజం చెపుతాం) చర్ల మండలం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు సందేశం అందించారు... ముఖ్యఅతిథిగా టిపిసీసీ జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడు తూప్రజా పాలనలో పారదర్శకతను పెంచి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంపొందించి, స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు



ఆవుల విజయభాస్కర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రైతు డివిజన్ అధ్యక్షులు ఇందుల బుచ్చిబాబు మాజీ ఎంపీటీసీ మడకం పద్మజ, ఆవుల పుల్లారావు, రైతులు, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, యువజన నాయకులు, కార్యకర్తలు వ్యవసాయ మార్కెట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

బోనకల్ సెప్టెంబర్ 17 నిజం చెపుతాం ధర్మమే తన ఊపిరిగా జీవిస్తున్న దేశ హితమే తన అభిమతంగా నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో ప్రాథమిక ప్రజా వైద్యశాల నందు రోగులకు పండ్లు పంపిణీ జరిగిన చేయడం జరిగినది అనంతరం 75వ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి మోడీ కి బోనకల్ మండల బిజెపి కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి జంపాల రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురామ ఓబిసి మండల



అధ్యక్షుడు మరిదు పరశురాముడు, బిజెపి నాయకులు బోయినపల్లి గోపాల్ , బి, రామారావు, బెజవాడ నాగ శివాజీ, తదితరులు పాల్గొన్నారు

# ఇది రహదారేనా....! ఈ గుంతలు పూడ్చ రా?





**- ప్రమాదాలు జరిగితే..బాధ్యులు ఎవరు..**
**- సంపాదనే మా లక్ష్యం అంటున్న పాలకులు...**

చర్ల సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం ) మండలంలోని రైస్ పేట గుంపెనగూడెం. కలివేరు కుదునూరు. వద్ద ప్రధాన రహదారి పై మోకాళ్ళ లోతు గుంతలు పడి అధ్వానంగా మారింది . రోజు పడుతున్న వర్షాలకు ఆ గుంతల్లో నీరు చేరుకొని వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. రాత్రి వేళల్లో రహదారి గుండా రావాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని రావలసి న పరిస్థితి ఉందని ఏదైనా ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరంటూ ప్రజలు మండిపడుతున్నారు ఈ విషయమై ప్రతిపక్ష పార్టీల నాయకులు గ్రామస్తులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి పోయిన పట్టించుకునే పరిస్థితి లేదు. ఇసుక ర్యాంపుల మీద ఉన్న ప్రేమ ప్రజల ప్రాణాల మీద ప్రభుత్వానికి అధికారులకు లేకపోయే అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రాణాలు పోతే పోనీ సంపాదనే మా లక్ష్యం అంటూ పాలకుల తీరు ఉందనే ఆరోపణలు లేకపోలేదు . పాలకుల తీరును చూసి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ఉదయం లేస్తే ఎన్నో కార్యక్రమాలకు హాజరయ్యే. మండల,జిల్లా అధికారులతో పాటు భద్రాచల నియోజకవర్గ ఎమ్మెల్యే కంటికి ఈ రహదారుల పరిస్థితి కనిపించటం లేదా అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు?అభివృద్ధియే ఈ ప్రభుత్వ ధ్యేయం అంటూ గొప్పలు చెప్పే ఈ ప్రభుత్వం వారు చేసే అంతా శూన్యమే. రాత్రి వేళల్లో గుంతల్లో నీళ్లు చేరుకోవడంతో వాహనదారులు పడిపోయి ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా లేకపోలేదు అధికారులు పట్టించుకోకపోవడంతో చేసేదేమీ లేక కొందరు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రావెల్ తో గుంతలు పూడ్చారు. రోజు కురిసే వర్షాలకు బురదమయంగా మారింది. దీనికి తోడు ఇసుక లారీల రద్దీ కారణంగా మళ్లీ యధాస్థితికి చేరుకుంది. వాహనదారులు గుంతలో పడి ప్రమాదల బారిన పడతమని భయభ్రాంతులు చెందుతున్నారు. ఇసుక లారీల వేగానికి ప్రజలు రోడ్డు మీదికి రావాలంటేనే భయపడుతున్నారు.. రెండు రోజుల క్రిందట గుంపెనగూడెం శివారులో తెల్లవారుజామున రెండు పాడి గేదెలను ఇసుక లారీలు ఢీ కొట్టి పోయాయి సుమారు వాటి విలువ లక్ష రూపాయల వరకు ఉంటుంది. ఇప్పటివరకు ఆచూకీ తెలియలేదు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా గుంతలు పూడ్చాలని మండల ప్రజలు కోరుతున్నారు

# హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ....


**హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేల్లూరి చిన్న యేసు**

తల్లాడ సెప్టెంబర్ 17 (నిజం చెప్తాను) ఈరోజు కల్లూరు మండలం కిష్టయ్య బంజర గ్రామంలో వృద్ధులకు దివ్యాంగులకు దాతలు తేలూరి తేజశ్రీ భాను తేజ ఆధ్వర్యంలో 22 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనమల రుక్మిణి తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేళ్లూరి చిన్న ఏసు ఆధ్వర్యంలో ఈరోజు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగినది గత 22 సంవత్సరముల నుండి వృద్ధుల పట్ల ఇలా మంచి కార్యక్రమములు చేస్తున్నటువంటి తేజశ్రీకి భాను తేజ కి మంచి ఆయురారోగ్యాలు కలగజేయాలని దేవుని ప్రార్థిస్తున్నాము అదేవిధంగా రాబోయే రోజులు దాతల సహాయంతో వృద్ధాశ్రమం స్థాపించి వృద్ధులకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం కూడా చేయాలని ముందుకు నడిచే విధంగా పనిచేస్తామని చెప్పుచున్నారు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసినటువంటి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షుడు



# భద్రాచలం క్రీడాకారుల ప్రతిభకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

భద్రాచలం సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం,ఏజెన్సీ ప్రాంతం యువ క్రీడాకారులు హైదరాబాద్‌లో జరిగిన హెచ్‌సిఎ వన్డే క్రికెట్ లీగ్‌లో తమ ప్రతిభ చాటారు. భద్రాచలం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన సక్కరి రిత్విక్ 66 పరుగులు, విశాల్ 81 పరుగులు రాణించగా, చరణ్ 5 వికెట్లు తీసి జట్టు విజయానికి ప్రధాన కారణమయ్యారు. ఇక గతంలోనూ ఈ అకాడమీ నుంచి మాన్విత్ యాదవ్, అనన్య యాదవ్, గురు, విద్వాన్ లాంటి ఆటగాళ్లు



రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక కావడం గమనార్హం. తాజా విజయాలతో రిత్విక్, విశాల్, చరణ్ లాంటి క్రీడాకారులు కూడా భద్రాచలానికి మంచి పేరు తెచ్చారు.వీరిని అభినందించిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ తేజ మాట్లాడుతూ, "వచ్చే నెలలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో కూడా మా శిష్యులు విజయాలు సాధించి అకాడమీకి, భద్రాచలానికి గౌరవాన్ని తీసుకువస్తారని నమ్ముతున్నాను" అన్నారు.భవిష్యత్తులో భద్రాచల క్రికెటర్లకు జాతీయ స్థాయి అవకాశాలు లభించేలా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆత్మ కమిటీ చైర్మన్- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

బోనకల్ సెప్టెంబర్ 17. నిజం చెపుతాం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణ పనులను బుధవారం ఆత్మ కమిటీ రామకోటేశ్వరరావు,మండల అధ్యక్షులు గాలి దుర్గ రావు,సభందిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది పనులను త్వరతగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది, పేద విద్యార్థులకు అందించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అందులో భాగంగానే ఈ యాంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నీ నిర్మిస్తుందని తెలియజేశారు ఈ నిర్మాణాన్ని బట్టి మధిర నియోజకవర్గం లో అన్ని మండలాల్లో నిర్మిస్తారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో



మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ. ఎస్సీ సెల్ మండల ఉప అధ్యక్షులు జెట్టం పుల్లయ్య మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో స్వచ్ఛత ఉత్సవ్ అవగాహన ర్యాలీ

~మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 17 : మణుగూరు:(నిజం చెపుతాం) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమం భాగంగా మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ రోజు పూల మార్కెట్ ప్రాంతంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించేందుకు



మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా కమిషనర్ ప్రసాద్ మాట్లాడుతూ, పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లను వినియోగించుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి మేలని, స్వచ్ఛ మణుగూరు %-% ఆరోగ్య మణుగూరు సాధ్యమయ్యేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పూల మార్కెట్ ఏరియాలో మానవహారం (హ్యూమన్ చైన్) ఏర్పాటు చేసి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ర్యాలీ లో విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రజలకు సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది మెప్మా సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య, విద్యా రంగాలకు పెద్దపీట






**- మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు మెరుగైన సేవలు అందించాలి**
**- స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమాన్ని**
**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,**
**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించిన**
**- మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17 నిజం చెబుతాం న్యూస్,,ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమ అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ రెండు రంగాలకు పుష్కలంగా నిధులు వెచ్చించి, పేదవారిప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఆడబిడ్డలకు ఎటువంటి ఇబ్బంది, బాధలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది దేవుళ్ళతో సమానమని, భగవంతుని రూపమని, రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదవారికి, ధనికులతోపాటు మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. తిరుమలాయపాలెం ఏరియా ఆసుత్రి 30 పడకల నుండి 50 పడకల కు అప్ గ్రేడ్ అయిందన్నారు. ఆసుపత్రిలో క్రొత్త స్కానింగ్, ఎక్స్-రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజుల కార్యక్రమంలా కాకుండా చిత్తశుద్ధి తో చేపట్టాలని మంత్రి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడతారని అన్నారు.మంత్రి పర్యటన లో 1 కోటి 50 లక్షలతో చేపట్టనున్న తిరుమలాయపాలెం-ముల్కలపల్లి హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం%ద%హెచ్ఓ డా. చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, డాక్టర్ బి వసుంధర జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ బీరోలు సొసైటీ అధ్యక్షులు రామ సహాయం నరేష్ రెడ్డి ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వనవాసం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి పోట్ల కిరణ్ రామ సహాయం అరవింద్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ తాటికొండ కిరణ్ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ జాల కిరణ్ ఇస్లావత్ ఎంటెక్ రవి గుగ్గిళ్ల అంబేద్కర్ గుగులోత్ సురేష్ భానోత్ బాలాజీ గూగులోత్ వీరన్న చీమ లక్ష్మయ్య గోళ్ళ లింగయ్య నల్లబెల్లి లింగన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం





రాజుపేట,సెప్టెంబర్ 17(నిజంచెపుతాం) స్వస్థనారీ..సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మొజెస్ రాజ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వైద్యులచే మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వచ్చేనెల రెండో తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, మహిళలకు వివిధ పరీక్షలు నిర్వహించనున్నారు.మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, సురక్షిత ప్రసవాలు, రక్తహీనత నిర్మూలన, మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆహారపు అలవాట్లలో పోషకాహారం ప్రాముఖ్యత వివరించారు.రక్తహీనత (అనీమియా) నివారణ చర్యలు తీసుకోవడం,తల్లిపాలు ప్రాముఖ్యత, బాలల పోషణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్యవైద్య నిపుణులు డాక్టర్. రజని కుమారి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ డాక్టర్ జ్యోతి, జనరల్ డాక్టర్ అనిల్ కుమార్, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఆశ్రిత మరియూ వహీదా మునిస్స,భీకు నాయక్, ప్రమీల,ఉపేందర్,జానకిరామ్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే- హెచ్ 143 నూతన కార్యవర్గం అధ్యక్షుడు గా ఎన్నికైన పైడి రాజు

ఇల్లంతకుంట సెప్టెంబర్ 17(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం కేంద్రం లో టియుడబ్ల్యూజే –హెచ్ 143 మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పైడి రాజు, ఉపాధ్యక్షులు చేరాల రాజు, ప్రధాన కార్యదర్శిగా జంగిటి శ్రీనివాస్, కోశాధికారి కోలపురం మహేష్,ప్రచార కార్యదర్శి నాయిని తిరుపతి, సహాయ కార్యదర్శి బొల్లం సాయి రెడ్డి, ముఖ్య సలహాదారులుగా దొడ్ల దేవేందర్, బట్టు శ్రీనివాస్, మామిడి కమలాకర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జర్నలిస్టు సమస్యలపరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లం పర్శరాములు,గుర్రాల మెహన్, మహమ్మద్ సలీమ్, ఆంజనేయులు, అనిల్, నారాయణ,



చందు, శంకర్, పర్శరాములు, ప్రశాంత్,అనిల్ పాల్గొన్నారు.

# బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





మచిలీపట్నం, నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని బుధవారం భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు.అనంతరం మోదీ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రపంచ వ్యాప్తంగా భారత దేశం నేడు ప్రధానమైన స్థానంలో ఉందని అన్నారు.అగ్రరాజ్యాలు అమెరికా,రష్యా,బ్రిటన్,చైనా వంటి దేశాలు కూడా భారత దేశం గొప్పతనాన్ని గుర్తించ గలిగాయని అన్నారు. దేశంలో తీవ్ర వాదం తగ్గటానికి ప్రధాని మోడీ తీసుకున్న కఠిన నిర్ణయాలు అని గుర్తు చేశారు.అటువంటి గొప్ప వ్యక్తి మన దేశం కు ప్రధాని కావటం మన అదృష్టమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చలమచర్ల పద్మరాజు,చిరువోలు బుచ్చి రాజు, గుత్తి కొండ రాజ బాబు,నాగలింగం అయోధ్య రామయ్య,పంతం గజేంద్ర,వన్నెం రెడ్డి ప్రసన్న కుమార్,పుప్పాల రామాంజనేయులు,అంగడాల సతీష్,నాగ శ్రీనివాసరావు,పద్మావతి, ధన లక్ష్మీ, రాధ,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి, పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

– సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల పంపిణీ వనమాడి కొండబాబు

కాకినాడ, సెప్టెంబర్ 17 (నిజం ప్రతినిధి):ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు పెద్దన్నగా, పేదల పెన్నిధిగా, పేదల పక్షపాతిగా పాలన సాగిస్తున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్ లను బుధవారం జగన్నాధపురం క్యాంపు కార్యాలయం నందు బాధిత కుటుంబాలకు కొండబాబు అందజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతిస్తూ పాలన సాగిస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే కాకినాడ అర్బన్ నియోజకవర్గం నందు పలు దఫాలుగా సుమారు రూ. 5 కోట్లు రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్ లను బాధిత కుటుంబాలకు అందించి ఆదుకోవడం జరిగిందని, బుధవారం 13 మంది లబ్ధిదారులకు సుమారు 7,25,000 రూ. చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందని ద్రాక్షగా ఉండేదని, గత పాలకులు వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించారిని ఆయన విమర్శించారు. అటు ఆరోగ్యశ్రీలో వీలు కాని, మరియు అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్స చేసుకున్న పేద



కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించి ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గదుల సాయిబాబా, ఎస్.కె రహీమ్, చింతలపూడి రవి, పిర్ల లక్ష్మీ ప్రసన్న, పొంగా బుజ్జి, ముత్యాల రాణి, పాలిక నాని, అమలకంటి బలరాం, నీలకాయల సన్నీ కిరణ్, రెడ్డనం సత్తిబాబు, దంగేటి సతీష్, బొల్లోజు ఉమా, కోలా ఎల్లారావు, విస్సంశెట్టి బాబ్జి, కాళ్ళ సత్తిబాబు, చౌదరి, పెదపూడి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఐడిఏ ఆధ్వర్యంలో ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం

కాకినాడ, సెప్టెంబర్ 17 (నిజం ప్రతినిధి):స్థానిక టీం ఆసుపత్రిలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం సందర్భంగా ప్రముఖ హృదయ సంబంధ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ ఆదినారాయణ ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ "ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 17న జరుపుకునే ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం, ఆరోగ్య సంరక్షణలో రోగి భద్రత యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందనీ, రోగి భద్రతను మెరుగుపరిచే ప్రయత్నాలలో అవగాహన పెంచడం మరియు ప్రతి రోగికి భద్రతను నిర్ధారించడం ఆరోగ్య సంరక్షణలో కీలకమైన అంశం అని, ఇది రోగి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై నమ్మకాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తోందని అన్నారు. ఈ సంవత్సరం యొక్క థీమ్ "ప్రతి నవజాత శిశువు మరియు ప్రతి బిడ్డకు సురక్షితమైన సంరక్షణ" ( సేఫ్ కేర్ ఫర్ ఎవరీ న్యూ బోరన్ అండ్ ఎవరీ చైల్డ్) ఈ థీమ్‌తో పాటు "ప్రారంభం నుండి రోగి భద్రత!" ( పేషంట్ సేఫ్టీ ఫ్రం ద స్టార్ట్ ) అనే నినాదం కూడా ఉందని, ఇది శిశువుల ఆరోగ్య సంరక్షణలో నివారించగల హానిని తగ్గించడాన్ని నొక్కి చెబుతుందనిఅన్నారు. ఏ వైద్యుడైనా తన దగ్గరకు వచ్చిన వారికి నూటికి నూరు శాతం మంచి వైద్యం ఇవ్వాలని చూస్తారని తెలిపారు. డా.ఆదినారాయణ మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు అనారోగ్యం వల్ల కాకుండా, సురక్షితం కాని ఆరోగ్య సంరక్షణ చర్యల వల్ల ఏర్పడే ముప్పుతో ఆందోళన చెందుతున్నారని, రోగి భద్రత అనేది కేవలం వైద్యపరమైన సంరక్షణ మాత్రమే కాదని, ఆస్పత్రులు, రోగులు, వారి కుటుంబాలు పంచుకునే నిబద్ధత అని అన్నారు. రోగి భద్రత అనేది కేవలం ఆస్పత్రుల బాధ్యత మాత్రమే కాదు.. ఇది ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు, రోగులు, కుటుంబాల మధ్య ఒక భాగస్వామ్య ప్రయత్నం. ప్రతి రోగి ముఖ్యమైన సూచనలు అనుసరించాలి,. రోగి వైద్య చరిత్ర (ఇటీవల ఆస్పత్రుల సందర్శనలు, చికిత్సలు లేదా ఇన్ఫెక్షన్లు) గురించి డాక్టర్లకు తెలియజేయాలని, సంరక్షణ, మందులు, పరీక్ష ఫలితాల గురించి ప్రశ్నలు అడగడానికి సంకోచించకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు, టీం ఆసుపత్రి సిబ్బంది,పాల్గొన్నారు.




# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం చెబుతాం గూడూరు మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మార్వో నాగ భవాని మాట్లాడుతూ నిజాం రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అనేక మంది మహానుభావులు పోరాడి భావి తరాల స్వతంత్ర భారతదేశం లో స్వేచ్ఛగా స్వాసించేలా చేసిన మహొన్నతమైన పోరాటాన్ని స్మరించుకునే రోజు ఇదని తెలిపారు. తెలంగాణ విమోచన ఉద్యమం లో వీర మరణం పొందిన అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ




నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా శ్రీ విరాట్ విశ్వకర్మకు గుర్తింపు



జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

కాకినాడ, సెప్టెంబర్ 17 (నిజం ప్రతినిధి):ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా శ్రీ విరాట్ విశ్వకర్మ గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, డీఆర్వో వెంకటరావు, విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు హాజరై, శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలో వేసి, ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా దైవిక వాస్తుశిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజును రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. హిందూ సనాతన ధర్మం ప్రకారం దివ్య వడ్రంగిగా విరాట్ విశ్వకర్మ మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు పొందినట్లు ఆయన కొనియాడారు. ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా శ్రీ విరాట్ విశ్వకర్మ పేరుగాంచారని ఆయన తెలిపారు. విశ్వబ్రాహ్మణ అని పిలవబడే విశ్వకర్మ సంఘం భారతదేశంలోని గొప్ప సామాజిక సమూహంగా ఉన్నారన్నారు. ఇందులోని ఉప సమూహాలైనా కమ్మరి, వడ్రంగి, కాంస్య, కమ్మరులు, శిల్పులు, స్వర్ణకారులు విశ్వకర్మకు వారసులుగా పిలవబడుతారని ఆయన తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు సంబంధించి చేతి వృత్తులు చేసుకునే వివిధ వర్గాల ప్రజలకు నిర్దిష్టమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని, వెనుకబడిన వర్గాల ప్రజలందరు విశ్వకర్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.



కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, కాకినాడ డివిజన్ ఏబీసీ పి.రామకృష్ణ, కార్యాలయ పర్యవేక్షకులు యు.ఉమామహేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ కె.సూర్యశివప్రసాద్, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు, వెనకబడిన తరగతులు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు

# 16వ నంబరు జాతీయ రహదారి ఆరు లేన్ల విస్తరణకు ప్రణాళికను రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

కాకినాడ, సెప్టెంబర్ 17(నిజం ప్రతినిధి): జిల్లా సత్వరాభివృద్ధి, ప్రజల జీవన వికాసానికి దోహదం చేసే రీతిలో 16వ నంబరు జాతీయ రహదారి ఆరు లేన్ల విస్తరణకు ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులను కోరారు. బుధవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో జిల్లాలో ఎన్.హెచ్-16 జాతీయ రహదారిని ఆరు లేన్లకు విస్తరణ కొరకు నేషనల్ హైవేస్ అథారిటీస్ అధికారులు వివిధ అలైన్ మెంట్ ఆప్షన్లతో సిద్ధంచేసిన డిటైల్ట్ ప్రోజక్ట్ రిపోర్ట్ పై ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో స్టేక్ హోల్డర్స్ మీటింగ్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ యనమల దివ్య, శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనవమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, రహదారి విస్తరణ ప్రభావం ఉండే ఇరిగేషన్, విద్యుత్ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత నేషనల్ హైవేస్ అథారిటీస్ ఆఫ్ ఇండియా, ప్రోజెక్ట్ డైరక్టర్, రాజమహేంద్రవరం రోహిత్ కుమార్ డిపిఆర్ అంశాలను ఎమ్మెల్యేలకు, అధికారులకు వివరించారు. జాతీయ రహదార్ల విస్తరణలో భాగంగా 16వ నెంబర్ జాతీయ రహదారి లో అనకాపల్లి నుండి అన్నవరంమీదుగా దివాన్ చెరువు వరకు 741.255 కిమీ నుండి 903.00 కిమీ వరకూ ఉన్న 4 లేన్ల నిడివి రహదారిని 6 లేన్లతో పాక్షిక ఏక్సెస్ కంట్రోల్డ్ హైవేగా అభివృద్ధి చేసేందుకు తమ సంస్థ వివిధ అలైన్మెంట్ ఆప్షన్లతో డిపిఆర్ ను రూపొందించిందని తెలిపారు. ప్రతిపాదిత 6లేన్ల రహదారి విస్తరణ అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, కసింకోట, ఎలమంచిలి, పాయకరావుపేట మండలాల్లో 68.645 కిమీలు, కాకినాడ జిల్లాలో తుని, శంఖవరం, తొండంగి, గొల్లప్రోలు, ప్రత్తిపాడు, జగ్గంపేట, ఏలేశ్వరం, గండేపల్లి మండలాల్లో 80.600 కిమీలు, తూర్పు గోదావరి జిల్లాలో రాజానగరం



మండలంలో 11 కిమీలు వెరసి 160 కిమీ పొడవున నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతిపాదిత రహదారి విస్తరణలో ఇమిడిన భూసేకరణ అవసరాలు, నిర్మాణ వ్యయం, జనావాసాలు, జనజీవనం పై ప్రభావం, రోడ్డు వంపుల సరిచేత, రహదారి నడవలో ప్రస్తుతం ఉన్న కట్టడాలు, నిర్మాణాలపై ప్రభావం, జనసాంద్రత ఎక్కువ గా ఉన్న హేబిటేషన్ల వద్ద ఫ్లైఓవర్ లు, అండర్, ఓవర్ పాస్ ల అవసరాలు, రవాణా, ఆర్థిక రంగాల పరంగా ప్రయోజనాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ రూపొందించిన అలైన్మెంట్ ఆప్షన్ ను రూపొందించామని, వాటిపై రహదారి సాగే మూడు జిల్లాల్లోని స్టేక్ హోల్డర్స్ తో సమావేశాలు నిర్వహించి అందరికీ అనువైన, ఆమోదయోగ్యమైన అలైన్ మెంట్ ను ఖరారు చేస్తున్నామని తెలిపారు. . ఇప్పటికే అనకాపల్లి జిల్లాలో ఈ సమావేశ నిర్వహించగా, అత్యధిక పొడవున 80.600 కిమీల నిడివి విస్తరణ జరుగనున్న కాకినాడ జిల్లాలో బుధవారం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 4 లేన్ల రహదారి, డిపిఆర్ లో ప్రతిపాదించిన అలైన్మెంట్ లను ఆయన వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జె. వెంకట్రావు, ఆర్ అండ్ బి ఎస్ఈ కాంతు, విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రసాద్, పెద్దాపురం ఆర్.డి.ఓ కె.శ్రీరమణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 17..నిజం చెపుతాం న్యూస్.. తిరుమల శ్రీవారిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం దర్శించుకున్నారు. తిరుమలేశుని దర్శనానికి విచ్చేసిన మంత్రి సుభాష్ కు ఆలయ అధికారులు, పండితులు ఘనంగా స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రి సుభాష్ తో పాటు యానం ఎమ్మెల్యే అశోక్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు గంధం పల్లంరాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమపాళ్లలో సంపూర్ణంగా అమలు జరుగుతున్నాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్ని విజయవంతంగా అమలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వంపై, రాష్ట్ర ప్రజలపై ఆ ఏడుకొండల వారి ఆశీస్సులు మెండుగా ఉ



ండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష మేరకు పనిచేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తుందని వెల్లడించారు.

# యూరియా టోకెన్ల పంపిణీపై అధికారులు తనిఖీ

కొత్తగూడ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 17 నిజం న్యూస్మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో రైతులకు యూరియా ఎరువుల టోకెన్ల పంపిణీ జరుగుతున్న సందర్భంగా అధికారులు పరిశీలన చేపట్టారు. కొత్తగూడ రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, తహసిల్దార్ కే. రాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్, ఎస్ఐ రాజకుమార్, ఎంపీఓ రామకృష్ణ, ఏఈవోలు పాల్గొన్నారు.రైతులకు ఎరువులు సమయానికి అందేలా పర్యవేక్షణ చేయాలని, ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.



# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం





అడవిదేవులపల్లి:సెప్టెంబర్ 17(నిజం న్యూస్)మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజలపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలు నాయక్ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని మహిళకు ఉచిత బస్సు,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు,సన్నబియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు,
2 లక్షల రుణమాపి,భూ భారతీ,500 వందలకే గ్యాస్,రైతు భరోసా,మహిళ సంఘాలకు స్వయం ఉపాధి తదితర పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండి నాగేశ్వరరావు,గురవయ్య, నక్క వెంకటేశ్వర్లు,మోతీలాల్,హనుమంతు,కొర్ర అశోక్ నాయక్, లష్కర్,కూరకుల వెంకటేశ్వర్లు,హనుమ,చంప్ల,రవీందర్,లచ్చు రామ్మూర్తి,గడ్డం సైదయ్య,బాంబు,బుజ్జి,వెంకయ,హనమయ్య,హరీష్,మాలు,సోమా, వినోద్,జనార్దన్,నారాయణ,నాగు,జగదీష్,బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు




తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 17(నిజం చెప్పుతాం)తొర్రూరు మండల కేంద్రంలోని అరిపిరాల రోడ్డులో విశ్వకర్మ సేవా సమితి తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతరం విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ సేవాసమితి ఆధ్వర్యంలో సుమారు 500 మంది భక్తులకు పులిహోర, రవ్వకేసరి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వకర్మ సేవా సమితి నాయకులు మాట్లాడుతూ సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ ఆవిర్భవించారని, సమాజానికి అవసరమైన వివిధ రకాల కులవృత్తులను విశ్వకర్మ సృష్టించారని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా గుర్తించి కార్మిక దినోత్సవంగా ప్రకటించాలని విశ్వబ్రాహ్మణ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేద విశ్వబ్రాహ్మణులను అన్ని విధాల ఆర్థికంగా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కేవలం చేతివృత్తులపైనే ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక పనిముట్లు అందించి గ్రామాల్లోని విశ్వబ్రాహ్మణులకు చేయూతనిచ్చే ఆదుకోవాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సేవా సమితి, విశ్వబ్రాహ్మణ సంఘం తొర్రూర్ మండల నాయకులు గజ్జల ఉపేంద్ర చారి, కల్లూరి శరత్ బాబు, తుమ్మనపల్లి నాగన్న, తాడూరి ఆదిత్య, వంగాల సోమేశ్వర్, పెద్దోజు ప్రణయ్, రాఘవాచారి, యాకాంబరాచారి, శ్రీధరాచారి , కల్లూరి రాధాకృష్ణ, గజ్జల శ్రీనివాస చారి, పెందోట సంతోష్, పూసాల భాస్కరాచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జయంత్ సాగర్ అకాల మరణం బాధాకరం

**- మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్**





సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 17,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్,కుమారుడు జయంత్ సాగర్ మరణించారు.వారి మరణ వార్త తెలుసుకొని ఆయన స్వగృహంలో మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్.ఎంతో భవిష్యత్తు ఉన్న జయంత్ సాగర్ అకాల మరణం చెందడం బాధాకరమని,అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ75వ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 17 (నిజం చెప్పుతాం) భారతీయ జనతాపార్టీ ( బీజేపీ) ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ మరియు ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ విమోచన దినం అని, నిజాం రజాకార్ల నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు అని, పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావు దొర పాలన అంతమై దాదాపు రెండేళ్లు దగ్గరికొచ్చిందని కానీ పాలకుర్తి నియోజకవర్గంలో దొరల పాలన పోయి దొరసాని పాలన వచ్చిందని, నియోజకవర్గ ప్రజలకు ఇంకా స్వేచ్ఛ లభించలేదని,ఇంకా భానిస బ్రతుకు పోలేదని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఈదొర దొరసాని పాలన నుండి విముక్తి కల్పించేందుకు బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారిని అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ పురోగతి సాధిస్తోంది అని, నరేంద్ర మోడీ నాయకత్వమే ఈ దేశానికి శ్రీరామరక్ష అని తెలిపారు.కరోనా విపత్తు వేళా ప్రపంచం మొత్తం అతలాకుతలం అయితే ప్రపంచం మొత్తం కరోనా నివారణ మందులు అందించి భారత్ ను విశ్వ గురువు స్థానం లో నిలిపారు అని కొనియాడారు.మోడీ జన్మదినం సెప్టెంబర్ 17నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈకార్యక్రమంలో బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, రంగు రాములు, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, రూరల్ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు,పెదవంగర మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరా చారి, జిల్లా, మండల , వివిధ మోర్చాల బాధ్యులు కొలుపుల శంకర్,ఆలిసేరి రవిబాబు,గడల శేఖర్, ఆర్.రాజకుమార్,కాగు నవీన్,గంధం రాజు,గట్ల భరత్, నూకల నవీన్,నడిగడ్డ సందీప్, విష్ణు,మంగళపల్లి యాకయ్య, సురేష్, సుధాకర్,విజయ్ కుమార్,నడిగడ్డ ఉపేందర్, జగదీష్, వెంకటేష్,, అశోక్,ఛలపతి రాజ్, శివ గణేష్, సంతోష్,ఉదయ్, అనసూయ,గంధం తులసి, శ్రీరాములు, మదర్ వాలెంటరీ బ్లడ్ సెంటర్ వరంగల్ చైర్మన్ పాము శ్రీనివాస్, సిబ్బంది విజయ కుమారీ,వినయ్ కుమార్,పాల్సన్,నరేష్,అంజనీ ప్రసాద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి మండల కేంద్రములో ప్రధాన మంత్రి జన్మదిన వేడుకలు



డిండి సెప్టెంబర్ 17, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పలువురికి పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా. బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ అమనగంటి కృష్ణ మాట్లాడుతూ 17 సెప్టెంబర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నిజాం మెడలు వంచి హైదరాబాద్ రాజధానిగా స్వాతంత్ర ఫలాలని అందించారు.అనంతరం భారత యుగపురుషుడు కలియుగ దైవం భారతమాత ముద్దుబిడ్డ విశ్వ గురువు మన ప్రధానమంత్రినరేంద్ర మోడీ గారి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వ గురువు దిశగా నిరంతరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు సిద్ధాంతాన్ని ప్రతి చిట్టచివరి పౌరునికి సంక్షేమ పథకాలు అందించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు అనంతరం పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సిన్కారు సైదాజీ. జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిల్ అంజి యాదవ్. ఎలకుర్తి జైపాల్. ఎలకుర్తి రమేష్. బిక్షపతి జాదవ్. పట్టణ బిజెపి అధ్యక్షులు బాదమోని సాయి గౌడ్. వావిళ్ళ రేణు యాదవ్. దండేడ్కర్ శీను. అమృత్. అంజి. నోముల సాయి. బుష్పక సాయి. బాలరాజు. నోముల కృష్ణ. అక్షిత్ మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం




నర్సంపేట 17సెప్టెంబర్ 2025(నిజం చెపుతాం ): నర్సంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ నందు ఘనంగా పజా పాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఇ సందర్బంగా ప్రిన్సిపాల్ కె వి చలపతి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమం లో వయిస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

**- ప్రజల అవసరాలు, అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యం**

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




జయశంకర్ భూపాలపల్లి, (నిజం న్యూస్) సెప్టెంబర్ 17: ప్రజల అవసరాలు, అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యమని, తెలంగాణ ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల అవసరాలు, అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, పారదర్శకత, జవాబుదారీతనం ప్రజాపాలనకు మూల సూత్రాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**- జిల్లా కలెక్టర్, ఎస్పీ లను ప్రత్యేకంగా అభినందించిన**

**-ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్, 17( నిజాం న్యూస్)బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు, జాతీయ జెండా ఆవిష్కరించి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రసంగించారు,ఈ సందర్భంగా విప్ జిల్లాలో యూరియా పంపిణీ (సరఫరా) లో నిమగ్నమై రైతులకు క్షేత్రస్థాయిలో వేగంగా పారదర్శకంగా సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, లను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు,ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన పుర ప్రముఖులు, అధికారులు, విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, హార్టికల్చర్ అధికారి మరియన్న, మైనారిటీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాఘవరెడ్డి, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వరరావు,అన్ని విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాప్రజాపాలన దినోత్సవం



జడ్చర్ల సెప్టెంబర్ 17, (నిజం చెపుతాం) స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కోనేటి పుష్పలత చైర్పర్సన్ మరియు శ్రీ జి లక్ష్మారెడ్డి కమిషనర్ మరియు కౌన్సిలర్స్ కుమ్మరి రాజు, ఉమా శంకర్ గౌడ్, సతీష్ కుమార్, రహీం, సుంక సారి రమేష్ కౌన్సిలర్స్ సభ్యులు మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





జడ్చర్ల సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ జడ్చర్ల శాఖలి మన ప్రధానమంత్రి నరేంద్ర మోది జన్మదిన సందర్భంగా జడ్చర్లలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానంలి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, పట్టణ కార్యదర్శి వెంకట్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు పిట్టల నరేష్, ఎస్సీ మోర్చ టౌన్ అధ్యక్షుడు జగదీష్,. సోషల్ మీడియా ఇన్చార్జ్. క్రాంతి %ఆ%మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు వేసారు కరెంట్ స్థంభం మరిచారు



తొర్రూరు టౌన్ 17(నిజం చెప్పుతాం)మున్సిపాలిటి కేంద్రం 9వ వార్డు భగతన గర్ కాలానీలో గోశాల కు వెళ్లే దారిలో సీసీ రోడ్డు వేసారు కాని అడ్డుగా ఉన్న కరెంట్ పోల్ అలాగే వదిలేసారు. నిత్యం గోశాల కు వెల్లే వాహనాలకు రోడ్డు కు అడ్డంగా ఉన్న కరెంట్ స్తంభం వల్ల ఇబ్బందిగా ఉందని, ఆ కరెంట్ స్థంబాన్నిరోడ్డు మధ్యలో లేకుండా ప్రక్కకు జరిపి వేయాలని భగత్ కాలనికి చెందిన సోమహరిప్రసాద్, నిమ్మల శేఖర్, గాడిపెల్లి కృష్ణప్రసాద్, నిమ్మల యాకన్న, గుమ్మడవెల్లి శ్రీనివాస్, కాసోజు శ్రీనివాస్ చారి, సురేందర్, ఇంద్రసేనా రెడ్డి, కార్తీక్ కోరుతున్నారు.

# టై ,బెల్టుల మరియు కుర్చీలు పంపిణీ



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్,17 (నిజాం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్ యందు వరంగల్ వాస్తవ్యులు శ్రీ మాగంటి రామచంద్రరావు మరియు వారి యొక్క ధర్మపత్ని శ్రీమతి ఇందిరా దేవి గార్ల చిన్న కుమారుడు కీర్తిశేషులు శ్రీ మాగంటి విజయ చంద్రరావు జ్ఞాపకార్థం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 300 మంది విద్యార్థులకు టై ,బెల్టులను మరియు పాఠశాలకు 8 కుర్చీలను బహుకరించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ.దక్షిణామూర్తి విద్యార్థులకు టై ,బెల్టులు మరియు కుర్చీలను అందజేసిన వారిని అభినందించడం జరిగింది అలాగే మీలాంటివారు ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తారని అభినందించారు అలాగే ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు పనిచేస్తూ విద్యాశాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దాత శ్రీ మాగంటి రామచంద్ర రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరూ విద్యలో ముందుండాలని, ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని, మీరూ కూడా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండి ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరడమైనది , వచ్చే 10వ తరగతి పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచిన నిరుపేద విద్యార్థులకు ఆరుగురికి ఆర్థిక సహాయాన్ని కూడా అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో ఏసీజీ శ్రీరాములు, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సిరి నాయక్ , అధ్యాపక బృందం బి శరీరామ్, భరత్ వ్యాస్, మాధవి ,ప్రతిభ, రామ్ మోహన్ , అశోక్ రెడ్డి, శ్రీదేవి, కళ్యాణి, శోభ జబర్ లాల్, పద్మావతి, నాగమణి,దివ్య భారతి, రవీందర్,నరేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్వో హెచ్ కొమి




వేలేరు సెప్టెంబర్ 17(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు కేంద్రములోని ప్రజా పాలన భాగంగా వేలేరు మండల తహసిల్దార్ కార్యాలయంలోని ఎమ్మార్వో హెచ్ కొమి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలోని లక్ష్మీ ప్రసన్న, వేలేరు మండల పోలీస్ స్టేషన్లోని అజ్మీర సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోని డిప్యూటీఎమ్మార్వో వేణుగోపాల్, ఆర్ ఐ సురేందర్, సీనియర్ అసిస్టెంట్ హేమ నాయక్, జిపిఓ రవి, కిరణ్, ఎం సి కవిత, పద్మ, నరసింహులు, ఏఎస్ఐ కిషన్, హెడ్ కానిస్టేబుల్ సుందర్ రాజు, పోలీసు బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి 75 వ పుట్టినరోజు వేడుకలు



ఏటూరు నాగారం సెప్టెంబర్ 17(నిజం న్యూస్) ఈరోజు ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో శ్రీ నరేంద్ర మోడీ గారి 75 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచ కాల్చి అదేవిధంగా ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్లను పరామర్శించి పండ్లు పంపిణీ చేయడం జరిగినది అదేవిధంగా సెప్టెంబర్ 17/1948 రోజున ఆనాటి నిజాం రజాకార్ల నిర్బంధంలో ఉన్న హైదరాబాద్ సంస్థానం (తెలంగాణ) ను సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత సైన్యంతో నిజాం ను హైదరాబాద్ నుండి తరమి కొట్టి భారతదేశంలో తెలంగాణను విలీనం చేసి తెలంగాణ ప్రజలకు రజాకారుల నుండి విమోచనం కలిగించారు ఆనాటి నిజాం అఘాయిత్యాలు ఆకృత్యాలు నుండి విముక్తిని గాను తెలంగాణను భారతదేశంలో విలీనం చేసిన సందర్భంగా ఈరోజు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్ల బుచ్చయ్య గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గండేపల్లి సత్యం దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ ములుగు జిల్లా కతదితరులు పాల్గొన్నారు

# పోషకాహారంతో గర్భిణీలు , బాలింతలకు ఆరోగ్యం సాధ్యం



తొర్రూరు సెప్టెంబర్ 17(నిజం చెప్పుతాం)పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి దోహదపడుతుందని సిడిపిఓ కే. కమలాదేవి తెలిపారు. డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు పోషణ్ బీ %-%పడాయి బీ పేరిట కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం బుధవారం కొనసాగింది. పోషణ మాసోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ టీచర్లకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఏయే కూరగాయలు, ఆకుకూరల్లో పోషకాలు లభిస్తాయో వివరించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ....చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం, బాలామృతం ప్లస్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఫైబర్, కాల్షియం కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు, పప్పు, కొవ్వు పదార్థం కలిగిన గుడ్లు, మాంసాహారం, పాలు, పెరుగు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవోలు సంకీర్తన, విజయలక్ష్మి, సూపర్వైజర్లు మల్లీశ్వరి, శ్రీదేవి గౌసియా, జలగం సునీత, శోభ, నాగమణి, సమన్వయకర్త నడిగడ్డ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగురవేసిన గ్రామ కార్యదర్శి రవీందర్



వేలేరు సెప్టెంబర్ 17(నిజం న్యూస్)హన్మకొండ జిల్లా వేలేరు కేంద్రంలోని కన్నారం గ్రామంలో ప్రజా పాలన భాగంగా గ్రామ కార్యదర్శి రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది కారోబార్ సతీష్, కనకయ్య, ఎల్లయ్య, శివరామకృష్ణ, ఐ కే పి సి ఏ చంద్రమౌళి, ఆశ కార్యకర్తలు ఇరుగు జమున, మిడిదొడ్డి మానమ్మా,చెరుకు రమేష్, మాచర్ల రాజు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు .



బయ్యారం:సెప్టెంబర్.17.(నిజం చెపుతాం)మండలంలోని అన్ని ప్రభుత్వ , కార్యాలయాలలో సెప్టెంబర్ 17 పురస్కరించుకొని నైజాం పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడి 1950 సెప్టెంబర్ 17న తెలంగాణ లో ప్రభుత్వ ప్రజా పాలన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన వేడుకలు నిర్వహించాలని ఆదేశించడంతో బుధవారం మండల తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో దైవాదీనం,గ్రామ పంచాయతీ కార్యాలయం బయ్యారం, జగ్గు తండాలలో పంచాయతీ కార్యదర్శులు,జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతంతో పాటు తెలంగాణ జాతీయ గీతం ఆలపించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి





**- నైజాంకు మోడీకి తేడా ఏమీ లేదు..!**

**- ప్రభుత్వ భూములు పంచకుండా ప్రజా పాలన ఎలా..!**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 17 (నిజాం న్యూస్) భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకరీ విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని నాడు నిజాం రాజు భూస్వాములు జాకీర్దాలు పెత్తందారులు జమీందారులకు దేశముకులకు దొరలకు వత్తాసు పలకగా నేడు నరేంద్ర మోడీ కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు బహుళ జాతి సంస్థలకు ఊడిగం చేస్తున్నారని వారిద్దరికీ తేడా ఏమీ లేదని తెలంగాణలో ఉన్న 25 లక్షల ఎకరాల ప్రభుత్వ పోరంబోకు బంచరాయి భూములను పంచకుండా ప్రజాపాలనా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే ఎలా సాధ్యమవుతుందని సాయుధ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు భూ పంపిణీ పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు బుధవారం మహబూబాబాద్ లో స్థానిక ఫాతిమ హైస్కూల్ నుంచి సిపిఎం ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ మూడు కోట్ల సెంటర్ ముత్యాలమ్మ గుడి శ్రీనివాస్ థియేటర్ అండర్ బ్రిడ్జి మదర్ తెరిసా సెంటర్ వివేకానంద సెంటర్ నర్సంపేట బైపాస్ మీదుగా వీఆర్ఎన్ గార్డెన్ కు చేరుకుంది ర్యాలీ అగ్రభాగాన జాన్ వెస్లీ ద్విచక్ర వాహనంపై పర్యటించారు మహబూబాబాద్ లో వీఆర్ఎన్ గార్డెన్లో నిర్వహించిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా జాన్ వెస్లీ మాట్లాడారుదేశ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు సిపిఎం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు తెలంగాణ వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యం లో వార్షికోత్సవ సభలు జరుగుతుండగా హైదరాబాదులో కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ సభ జరుపుతున్నారని అన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకరి విముక్తి కోసం కమ్యూనిస్టులు సభ నిర్వహిస్తుండగా బిజెపి ఆధ్వర్యంలో మంత్రులు సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం ఘర్షణగా వక్రీకరిస్తున్నారని విమర్శించారు తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాలు గ్రామాలు మండలాలు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాన్ని కొనసాగిస్తామని సభలు జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య గునిగంటి రాజన్న ఆకుల రాజు కందునూరి శ్రీనివాస్ కుంట ఉపేందర్ అల్వాల వీరన్న పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు టూ టౌన్ కార్యదర్శి సమ్మెట రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు మండ రాజన్న గాడి పెల్లి ప్రమీల కందునూరి కవిత హరి నాయక్ బొమ్మన అశోక్ గునిగంటి మోహన్ దుడ్డేల రామ్మూర్తి ఏం పాపారావు మండల కార్యదర్శి లు ఎండి యాకూబ్ బొల్లం అశోక్ నంబూరి మధు గుడిషాల వెంకన్న మధుసూదన్ ఈసంపల్లి సైదులు మనోహర్ ఉ పునపల్లి శ్రీనివాస్ సత్యవతి మానుకోట పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట నాగన్న చీపిరి యాకయ్య హేమనాయకు చాగంటి భాగ్యమా బానోతి వెంకన్న నక్క సైదులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించిన ఎమ్మెల్యే



జడ్చర్ల సెప్టెంబర్ 17, (నిజం చెపుతాం) శిల్పులు, కార్మికులే సమాజానికి పునాది కార్మిక వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి విశ్వకర్మ జయంతి వేడుకలు జడ్చర్ల కేంద్రంలో అంగరంగ వైభవంగానిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరై, విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, విశ్వకర్మ మహర్షి సృష్టి శక్తికి ప్రతీక అని, ఆయన చూపిన మార్గం నేటికీ సమాజ అభివృద్ధికి ఆదర్శమని పేర్కొన్నారు. శిల్పులు, కార్మికులు, వృత్తిదారుల కృషితోనే సమాజం అభివృద్ధి చెందుతుందనిగుర్తుచేశారు.ప్రభుత్వం కార్మిక వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. జడ్చర్లలోని శిల్పులు, కార్మిక వర్గాల అభ్యున్నతి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ సంఘ నాయకులు, శిల్పులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 17 (నిజం న్యూస్) బుధవారం మానుకోట నడిబొడ్డులో ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వో చంద్ర,రాజేశ్వరరావు. ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలనలో భూభారతి చట్టం ద్వారా రైతుల భూ దరఖాస్తులను స్వీకరించి క్రమక్రమంగా రైతుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది గతంలో ఉన్న మాదిరిగ కార్యాలయాల చుట్టే తిరుగుతూ వారి సమయాన్ని ధనాన్ని వృధా చేసుకోకుండా ఒక దరఖాస్తు పెడితే వారి సమస్యలు పరిష్కరిస్తున్నాం సమయాన్ని చూడకుండా రాత్రి పగలు కష్టపడి ప్రతి దరఖాస్తును ఫీల్డ్ మీద వెళ్లి పరిశీలించి వాస్తవాలను వెలికి తీసి ఏ భేదము లేకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది యూరియా కొరత లేకుండా ఎంతో కష్టపడి పంటలు వేసిన రైతులందరికీ యూరియా బస్తాలను సకాలంలో అందించడం జరిగింది. ఇందుకు సహకరిస్తున్న సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిటి,నాగరాజు, ఆర్ఐలు, వి. ప్రవీణ్,సిహెచ్. విక్రమ్,జి పి ఓ లు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడీల ఆత్మగౌరవ మహార్యాలీకి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి...



బయ్యారం:సెప్టెంబర్. 17.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు భూక్యా రవి నాయక్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ లంబాడీల రిజర్వేషన్ మూలలను శంకించే విధంగా జరుగుతున్న దుష్ప్రచారాలను అడ్డుకట్ట వేస్తూ, మన రిజర్వేషన్ మనమే పరిరక్షిస్తు బావితరాలకి అందించేలా ఒక రక్షణ కవచంలా ఏర్పడి ఐక్యత చాటాలని తెలుపుతు లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాల పురిటి గడ్డ మానుకోటలో జరిగే లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ లంబాడీల సింహా గర్జన మహా సభను జయప్రదం చేయండి. లంబాడీల అడ్డ, తెలంగాణ ఉద్యమాల పురిటి గడ్డ మన మానుకోట గడ్డ కి రాష్ట్రం నలుమూలల నుండి లంబాడీ బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి జాతి ఐక్యత చాటాలని ప్రతి ఒక్కరికీ ఇదే మా ప్రత్యేక ఆహ్వానం.జాతికి వచ్చిన సంక్లిష్ట పరిస్థితులను ఎవరు కూడా వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసము, స్వంత లబ్ధి కోసము, నాయకులుగా ఎదగడం కోసం కాకుండా,ఎటువంటి రాజకీయాలకు తావివ్వకుండా కేవలం జాతి భవిష్యత్ తరాలకు ఎస్టి రిజర్వేషన్ పరిరక్షనకై పాటుపడాలని, కేవలం ఆ దిశగా మాత్రమే అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి తండా నుంచి ప్రతి ఒక్క లంబాడి బిడ్డ విధిగా బాధ్యతగా తప్పక హాజరై మన సత్తా ఏంటో చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మానుకోట జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్,అనిల్,స్వామి, శ్రీకాంత్,నరేష్,చంటి,సక్రు,మంత్రియా,కళ్యాణ్,రాము,రంగియా,కోట,చరణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలి



బయ్యారం:సెప్టెంబర్.17.(నిజం చెపుతాం)తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా బయ్యారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ బయ్యారం మండలం కార్యదర్శి సారిక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో తిరుగుబాటు బావుటను ఎగురవేసి, భూస్వాముల కబంధ హస్తాలలో ఉన్న లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి, మట్టి మనుషులకు తిరుగుబాటును నేర్పించిన ఘనత కమ్యూనిస్టు పార్టీదే అన్నారు.సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి,నాటి పోరాటంలో అమరులైన వీరుల స్మారక కేంద్రాలను ఏర్పాటుచేసి, సెప్టెంబర్ 17 విలీనదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాదెండ్ల పద్మ,మందనపు రాజు,కలింగ రెడ్డి, గంగర బోయిన రాజు,లక్ష్మి,గౌరమ్మ,మల్లయ్య,మేకరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 17 సెప్టెంబర్.1948 ముమ్మాటికి విద్రోహ దినమే

**-సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 17: 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో మూడు వేల గ్రామ రాజ్యాలను స్థాపించి పది లక్షల ఎకరాల భూములను భూస్వాముల చెర నుండి విడిపించింది ఆ పోరాటంలో సుమారు నాలుగువేల మంది కమ్యూనిస్టు యోధులు ప్రజలు చనిపోయినారు. ఈ క్రమంలో ఆనాటి నెహ్రూ పటేల్ సైన్యాలు ప్రజల విముక్తి పేరుతో హైదరాబాద్ సంస్థానం మీద దాడి చేసి ప్రజలు పోరాడి సాధించుకున్న పదిలక్షల భూములను మళ్లీ తిరిగి భూస్వాములకు అప్పజెప్పారు. పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టులను ప్రజలను పాశవీకంగా హత్య చేశారు. జైలుపాలు చేయడమే కాకుండా మహిళలపై అత్యాచారాలకు లెక్కలేదు. విలీనం కంటే ముందు రజాకార్ల భూస్వాముల చేతుల్లో జరిగిన హత్యలు అత్యాచారాల సంఖ్య కంటే విలీనం తర్వాత భారత యూనియన్ సైన్యాల చేతిలో జరిగిన హత్యలు అత్యాచారాల సంఖ్య ఎక్కువగా ఉండడం గమనహర్థం! ఈ మహోద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర ఆనాడు అసలే లేదు, ఏదైనా ఉంది అంటే అది భూస్వాములకు రజాకార్లకు సహకరిస్తూ ప్రజలకు ఉద్యమానికి ద్రోహం చేసిన చరిత్ర ఆర్ఎస్ఎస్ వారిది! ఆ విధంగా ప్రజా పోరాటాలతో విముక్తి దిశకు చేరుకున్న ఈ మహోద్యమాన్ని. 17 సెప్టెంబర్.1948 "పోలో ఆపరేషన్" పేరుతో నెహ్రూ, పటేల్ సైన్యాలు దాడి చేసి ప్రజల త్యాగాల ఉద్యమాలను అణిసి వేసిన రోజు విలీన దినమౌతుందా? కాదు ముమ్మాటికీ అది దగాపడ్డ తెలంగాణ చరిత్ర సాక్షిగా విలీనం పేరుతో కనిపించే విద్రోహ దినమే అవుతుందని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు.

## 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది ముమ్మాటికి విద్రోహమే

**- 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది ముమ్మాటికి విద్రోహమే :-బిల్లా కంటి సూర్యం**
**- సిపిఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి**




బయ్యారం:సెప్టెంబర్. 17.(నిజం చెపుతాం)నిజాం నవాబు రజాకార్ల అరాచకాలకు పల్లెల్లో దొరలు, భూస్వాములు పటేల్ పట్వారి జాగీర్దారులు సాగించిన క్రూరత్వాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూమికోసం భుక్తి కోసం ,వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం మహత్తర తెలంగాణ గెరిల్లా సాయుధ రైతాంగ పోరాటంలో 4000 మంది అమరులు అయినారు పది లక్షల ఎకరాల భూమిని ప్రజలు స్వాధీనం చేసుకున్నారు3000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను నిర్మించుకున్నారు తెలంగాణ ప్రజలను నిజాం నవాబు రాజకారులు సగభాగం దోపిడీ చేస్తే హిందువుల పేరుతో కొనసాగిన దొరలు భూస్వాములు పటేల్ పట్వారిలా దోపిడి అరాచకాలు సగభానికి పైగా చేశారు కానీ బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చరిత్రకు మసిపూసి వక్రీకరిస్తూ యువత మెదలలో విష బీజాలు నాటుతున్నారు అన్నారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తిలు చేసే ఈ విష ప్రచారాన్ని యువత తెలంగాణ సమాజం తీపి కొట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపునిస్తుంది కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో తెలంగాణ ప్రజలు సాధించిన సాయుధ పోరాటంలో నిజాం నవాబు ఖాసీం రిజ్వా సైన్యంతో పాటు గ్రామంలోని దొరలు భూస్వాములు పటేళ్లు పలాయానం చిత్తగించారు ప్రజల పోరాటానికి తట్టుకోలేని నిజాం నవాబు భారత ప్రధాని నెహ్రూ పటేల్ అని ఆశ్రయించి లోపాయి కారు ఒప్పందం కుదుర్చుకొని లొంగిపోయారు 1948 సెప్టెంబర్ 17న పోలీస్ చర్య ఆపరేషన్ ఫొలో పేరుతో తెలంగాణపై దండెత్తి వేలాదిమంది కమ్యూనిస్టులను ప్రజలను ఊచకోతతో రక్తపు టెర్లు పారించారు ,ప్రజల ధన మాన ప్రాణాలను హరించారన్నారు వేలాది మందిని అత్యంత క్రూరంగా హత్య చేసిన చీకటి రోజు విలీనమో? విమోచనమో? ఎట్లా అవుతుంది ఇది తెలంగాణ ప్రజలకు ముమ్మాటికి విద్రోహమే అవుతుంది అన్నారు
ఈ కార్యక్రమంలో నాయకులు కామ్రేడ్ జగ్గన్న జక్కుల యాదయ్య పూజల లచ్చయ్య గుర్రం పూర్ణ ,బత్తుల ధనంజయ, జల్లి వెంకన్న ఎస్కే జానీ, రాముడు నారాయణరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు మండల జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో మండల స్థాయి పోటీలు



వేలేరు సెప్టెంబర్ 17(నిజం న్యూస్)హన్మకొండ జిల్లా వేలేరు కేంద్రంలోని వేలేరు మండల కేంద్ర జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలోని (ఎస్ జి ఎఫ్ ఐ) ఆటల పోటీలో ఎంఈఓ చంద్రమౌళి ఆధ్వర్యంలోని మండల కేంద్రంలో అన్ని గ్రామాలు ఈరోజు బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు, గురువారం రోజున బాలురకు ఆటలా పోటీలు నిర్వహించి తదుపరి బహుమనాలు ప్రధానం చేస్తారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రమౌళి, జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం సత్యం ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల పిఈటిలు, ఆయా గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ తెలంగాణ విమోచన దినోత్సవం





జడ్చర్ల సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ జడ్చర్ల పట్టణ కార్యాలయంలో జాతీయ జెండాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులను స్మరించుకోవడం జరిగిందిభారతదేశ ప్రజలందరినీ తన కుటుంబ సభ్యులుగా భావించే మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంలో, సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జడ్చర్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నేడు సిగ్నల్ గడ్డ దగ్గర రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని 100 మందికి పైగా రక్తదానం చేశారు. రక్తదానంతో అనేకమంది ప్రాణాలు రక్షించబడతాయని, ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బీజేపీ నాయకులు మరియు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. సేవాధర్మం, సమాజం పట్ల బాధ్యత, ప్రధానమంత్రి సేవా తత్వాన్ని ప్రజలకు చేరవేయడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు,

## నర్సంపేటలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు





**- రక్తదానం %-% కంటి పరీక్ష శిబిరాలకు యువత ముందడుగు**
**- వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 17( నిజం న్యూస్)దేశానికి దిశానిర్దేశం చేస్తూ, అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మహానాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ గారి 75వ జన్మదిన వేడుకలు నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను%శీ% భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారు ముఖ్య అతిథులుగా హాజరై రక్తదానం మరియు కంటి పరీక్ష శిబిరాలను ప్రారంభించారు."సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్" లక్ష్యంతో వికసిత్ భారత్రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి, వికసిత్ భారత్ లక్ష్య సాధనకు నరేంద్ర మోదీ గారి నాయకత్వం విశేషమైనది. ప్రతి వర్గానికీ చేరువయ్యేలా ఆయన పాలన సాగుతోంది. యువత రక్తదానంలో పాల్గొని సమాజానికి సేవ చేస్తూ, భవిష్యత్తులో వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహా రాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్ సహా అనేక మంది నాయకులు పాల్గొన్నారు.

## సొంతింటి కలను నిజం చేసిన 'ఇందిరమ్మ' పథకం

**- పేదింటి దంపతుల కళ్లలో ఆనందం**
**- పేదలకు సొంతింటి కల కేవలం ఒక కల కాదు, అది వారి జీవితంలో ఒక ఆశ, ఒక భరోసా**



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం చెబుతాం .గూడూరు మండలం, చక్రు తండా గ్రామపంచాయతీ చెందిన ధరావత్ సుక్కి, భద్రు దంపతుల జీవితంలో ఆ కల ఇప్పుడు నిజమవుతోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా వారికి మంజూరైన ఇంటి నిర్మాణానికి నేడు స్లాబ్ వేయడంతో వారి కళ్లలో ఆనందం వెల్లివిరిసింది.కష్టపడినా, కూలి పని చేసి సంపాదించినా తమకంటూ ఒక ఇల్లు కట్టుకోవడం ఈ దంపతులకు సాధ్యపడలేదు. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థకు చేరిన ఇంట్లోనో బతుకుతూ వచ్చారు. ప్రతిసారి వర్షం కురిసినా, ఎండ వచ్చినా తమ పిల్లలను ఎలా కాపాడుకోవాలని వారు నిత్యం ఆలోచించేవారు.అయితే, వారి ఆశకు ఇందిరమ్మ పథకం రూపంలో ఒక కొత్త వెలుగు వచ్చింది. ప్రభుత్వ సహాయంతో ఒక సొంతింటి నిర్మాణం మొదలవడంతో వారి కష్టం ఫలించినట్టు భావించారు. ఈ ఇంటి నిర్మాణం కేవలం ఒక భవనం కాదు, అది వారి కుటుంబానికి ఒక భవిష్యత్తు, ఒక భద్రత.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన హౌ సింగ్ అధికారులు, మాజీ సర్పంచ్ భానోత్ శంకర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ పథకం లాంటివి పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు లక్కం సంజీవ, రాజు, కిషన్, ప్రతాప్, విష్ణుతో పాటు పలువురు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత కమలి, భద్రు దంపతుల కుటుంబం గర్వంగా తమ కొత్త ఇంట్లోకి అడుగుపెట్టే రోజు కోసం ఎదురు చూస్తోంది. పేదల కలలను నిజం చేసే ఇలాంటి పథకాలు మరెన్నో రావాలని వారు ఆశిస్తున్నారు.

## శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులార్పించారు



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 17: భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో బుధవారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వ కర్మ జయంతి వేడుకలలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ డా బెల్లయ్య నాయక్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జ్యోతి ప్రజ్వలన చేసి,వివిధ కుల సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ మాట్లాడుతూ క్రీస్తు పూర్వం వేల సంవత్సరాల క్రితం రచించిన వేదాలలో విశ్వకర్మభగవానుని గురించి ప్రస్తావించబడిందని ఆనాటి కాలంలో విశ్వకర్మ మహర్షి మనకు కర్మయోగం, శిల్పకళ, నిర్మాణ శాస్త్రం, యాంత్రిక విజ్ఞానానికి ఆది పితామహుడని పేర్కొన్నారు. ప్రతి శిల్పం, యంత్రం, సాంకేతిక పరిజ్ఞానం విశ్వకర్మతోనే మొదలైందని తెలిపారు. అనేక రకాల అద్భుత కళ్ళకందాలు విశ్వకర్మ తయారు చేశారని, ఇప్పటికీ దేశంలో చాలా చోట్ల విశ్వకర్మలు చెక్కిన శిల్పాలు ఉన్నాయి అని ప్రపంచంలో మొట్టమొదటి ఇంజనీర్ అని విశ్వ కర్మ భగవానునని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,బీసీ సంక్షేమ అధికారి ఇందిర, సహాయ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా వేలువెల్లి గ్రామపంచాయతీలో తెలంగాణ విమోచన దినోత్సవం



- కార్యదర్శి జెండా ఆవిష్కరణ %-% గ్రామ ప్రజల ఉత్సాహం

కొత్తగూడ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 17 నిజాం న్యూస్ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం వేలువెల్లి గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు జయప్రదంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి జెండా ఆవిష్కరించి, తెలంగాణ విమోచన పోరాట చరిత్రను స్మరించుకున్నారు.
కార్యక్రమంలో కారోబార్,గ్రామపంచాయతీ సిబ్బంది, 108 అంబులెన్స్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పిఆర్ టియు గూడూరు ఆధ్వర్యంలో సన్మానం



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం చెబుతాం సెప్టెంబర్ ఐదున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఈ సంవత్సరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికైన డాక్టర్ వాంకుడోతు గోపీనాథ్ మరియు దయ్యాల రవీందర్ గారికి పిఆర్ టి యు టీఎస్ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి శ్రీ జె రవికుమార్ గారు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, దేశానికి, దేశ అభివృద్ధికి అవసరమైన మానవ వనరులను అభివృద్ధి చేసేది ఉపాధ్యాయులు మాత్రమేనని, దేశ భవిష్యత్తు ఉపాధ్యాయ చేతుల్లో నిర్మితమవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టీఎస్ గూడూరు మండల శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ సన్మాన గ్రహీతలు గోపీనాథ్ మరియు రవీందర్లు ఎంతో నిబద్ధతతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారని ఈ నిబద్ధతను ఈ వృత్తిలో ఉన్నంతకాలం కొనసాగించి ఉపాధ్యాయులందరికీ ఆదర్శ ప్రాయులుగా మారాలని కోరారు. వారు మరిన్ని ఉన్నత స్థానాలను అందుకోవాలని కోరారు.